https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 258 | కర్నూలు | శుక్రవారం, 02 ఫిబ్రవరి 2024 | పేజీలు 11 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad





## ఇది వృద్ధిరేటు ఆధారిత బడ్జెట్

### నిర్మలమ్మకు ప్రధాని మోడీ కితాబు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన మధ్యంతర బడ్జెట్ 20 24-25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది సమగ్ర్రమైనదని, వినూత్నమైనదని వ్యాఖ్యా నించారు. అభివృద్ధి కొనసాగుతుందనే విశ్వాసాన్ని కల్పిస్తోందని అన్నారు. వికసిత్ భారతానికి 4 స్తంభాలైన యువత, పేదలు, మహిళలు, రైతులను ఈ మధ్యంతర బ్జడెట్ శక్తివంతం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి హామీ ఇస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ కితాబిచ్చారు. కేంద్ర బడ్జెట్ మెరుగ్గా ఉందని స్వాగతిస్తూ ఎన్నో ఉపాధి అవకాశాలకు ఇది ఊతమిస్తుందని స్వాగతించారు. వృద్ధి ఆధారిత బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఇక భారత్‌ను 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ సర్కార్ చిట్ట చివరి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందని అన్నారు. గడిచిన పదేళ్లలో మహిళల సాధికారత పెరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్‌ను చట్టరీత్యా నేరం చేశామన్నారు. ప్రభుత్వ స్కీమ్ కింద 70 శాతం మంది మహిళలకు ఇండ్లు అందజేసినట్లు చెప్పారు. అన్ని రకాల మౌలిక సదుపాయాల్ని రికార్డు సమయంలో క్రియేట్ చేస్తున్నట్లు తెలిపారు. భారత అభివృద్ధిలో దేశంలోని అన్ని ప్రాంతాలు భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. వన్ నేషన్ వన్ మార్కెట్ వల్ల ద్రవ్యోల్బణం అదుపులో ఉందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం మహిళల సంఖ్య పెరిగిందన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ఆమె వెల్లడించారు.

## పన్నుల విధానం యధాతథం

### ఎలాంటి వెసలుబాటు చూపని నిర్మల




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

ఉద్యోగుల పన్నుల విధానంలో ఎలాంటి మార్పు లేకుండానే నిర్మలా సీతారమన్ తన మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలను ప్రతిపాదించారు. అసలు పన్ను విధానంలోనే ఎలాంటి మార్పులు చేయలేదు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. గత ఏడాది ఉన్న విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దిగుమతి, ఎగుమతి సుంకాల్లోనూ మార్పు లేదు.. ఉద్యోగులు, వ్యాపారులు కట్టే ఆదాయ పన్ను స్లాబుల్లోనూ మార్పు లేదు.. యధాతధంగా కొనసాగనున్నట్లు ప్రకటించారు. గత బడ్జెట్లో ప్రకటించిన విధంగా స్టాండర్డ్ డిడక్షన్ అనేది 50 వేలు నుంచి 75 వేల రూపాయలకు పెంపు 2024 మార్చి నుంచి అమల్లోకి వస్తుందని.. కొత్తగా స్లాబ్ రేట్లను మార్చటం లేదని వెల్లడించారామె. ప్రస్తుతం ఉన్న పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు చేయటం లేదని వెల్లడించారామె. అయినా కూడా ప్రత్యక్ష పన్నులు మూడు రెట్లు పెరిగాయని.. ఇందుకు పన్ను చెల్లింపుదారులకు అభినందలు తెలిపారామె. కార్పొరేట్ ట్యాక్స్ 30 నుంచి 22 శాతానికి తగ్గింపు అనేది గత బ్జడెట్ లో తీసుకున్న నిర్ణయం అని.. అది అమల్లోకి వస్తుందని.. కొత్తగా కార్పొరేట్ ట్యాక్సుల్లో మార్పులు చేయటం లేదని స్పష్టం చేశారామె.ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు లేవని ఖరాఖండిగా స్పష్టం చేశారు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్ కావడంతో ఆర్థిక మంత్రి కొత్త ప్రతిపాదనలు చేయకుండా శాఖలవారీ కేటాయింపులకే పరిమితమయ్యారు.

# వచ్చే ఐదేళ్లలో..

# భారత్ అద్భుతమైన ప్రగతి





- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా
- వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం
- పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ధి
- పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు
- జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ
- ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన
- యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం
- లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. - శ్రీచక్ర, న్యూఢిల్లీ

3

# ఏపీలో ఒంటరి పోరు దిశగా బీజేపీ అడుగులు

- పొత్తులపై టీడీపీ, జనసేనలతో కానరాని స్పష్టత
- వచ్చే ఎన్నికల్లో బలంగా దూసుకు వస్తోన్న కాంగ్రెస్



ఏపీలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టీడీపీ, జనసేన పొత్తులు మాత్రమే పొడిచాయి. బీజేపీ ఎవరితో ఉంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బీజేపీ, టీడీపీ కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. - శ్రీచక్ర న్యూస్, అమరావతి



2

# బలిపశువుగా హేమంత్ సోరేన్ !

రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే..అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుం టున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఊహించినట్టుగానే బుధవారం ఇడి ఆరు గంటల పాటు సోరెన్‌ను విచారించిన అనంతరం అరెస్టు చేసింది. హేమంత్ సొరెన్‌ను తన నివాసంలోనే గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. నాటకీయంగా జరిగిన ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి హేమంత్ సోరెన్ రాజీనామా చేయక తప్పలేదు. హేమంత్ సోరెన్ వారసునిగా జెఎంఎంకు చెందిన మంత్రి చంపాయ్ సోరెన్‌ను లెజిస్లేచర్ పార్టీ ఎన్నుకుంది. హేమంత్ సోరేన్‌ను విచారించటం కోసం బుధవారం మధ్యాహ్నం రాంచీలోని హేమంత్ సొరెన్ అధికారిక నివాసానికి ఏడుగురు సభ్యుల ఈడీ బృందం చేరుకున్నది. అనంతరం ఈడీ అధికారులు ఆయనను విచారించటం ప్రారంభించారు. ఆరు గంటల సుదీర్ఘ విచారణానంతరం ఈడీ ఆయనను అదుపులోకి తీసుకున్నది. జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్‌ను రాంచీలోని ఆయన ఇంటిలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి అధికారులు విచారిస్తున్న నేపథ్యంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. ఇడి అధికారులపై హేమంత్ కేసు వేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ధుర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఎలాంటి నోటీలు లేకుండానే, తాను లేని సమయంలో ఈడీ అధికారులు గత నెల 29న న్యూఢిల్లీలోని తన నివాసంలో ఉద్దేశపూర్వక సోదాలు నిర్వహించారని ఆరోపించారు. నాకు చెందిన నీలి రంగు కలర్ బీఎండబ్ల్యూ కార్‌ను సీజ్ చేశామనీ, పెద్ద మొత్తంలో అక్రమ నగదును స్వాధీనపర్చుకున్నామని అధికారులు తప్పుడు సమాచారాన్ని లీక్ చేశారని హేమంత్ వివరించారు. అయితే, వాటితో తనకు ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ఈడీ చర్య తనను బహిరంగ అవమానపర్చటమేనని ఆయన ఆరోపించారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేధనను ఎదుర్కొన్నామనీ, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను హేమంత్ పిర్యాదులో కోరారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. ఆయన తప్పుచేసివుంటే చర్యలు తీసుకోవాలి. అందరికీ ఒకే న్యాం ఉండాలి. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷-తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. హేమంత్ సొరెన్‌ను ఈడీ విచారిస్తున్న సమయంలో ఆయన ఇంటి వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. 144 సెక్షన్‌ను విధించారు. రాష్ట్ర రాజధాని రాంచీలోని పలు కీలక ప్రాంతాల్లో అధికారులు నిషేదాజ్ఞలు విధించారు.కేంద్రం ఆదేశాల మేరకు మా సీఎంను ఈడీ ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నదని హేమంత్ మద్దతుదారులు ఆరోపించారు. హేమంత్‌ను ఈడీ విచారిస్తున్న సందర్భంలో జేఎంఎం కార్యకర్తలు, మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనలు, ఆందోళలకు దిగారు. ఈడీకి, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్‌ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారాన్ని తిప్పిగొట్టడమే ఆయన ఉద్దేశమని ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తించారు. జగన్ బిజెపి ఒక్కటే అని కూడా చర్చిస్తున్నారు. కాబట్టి హేమంత్ సోరెన్ ఎన్‌డిఎలో కలవడమే దీనికి మందు. అప్పుడు ఆయన ఎలాంటి కేసులు లేకుండా జార్ఖండ్‌ను ఏలుకోగలరు.

# ఏపీలో ఒంటరి పోరు దిశగా బీజేపీ అడుగులు

- పొత్తులపై టిడిపి, జనసేనలతో కానరాని స్పష్టత
- వచ్చే ఎన్నికల్లో బలంగా దూసుకు వస్తోన్న కాంగ్రెస్

**అమరావతి,ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**



ఎపిలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే పొడిచాయి. బిజెపి ఎవరితో ఉంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బిజెపి, టిడిపి కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. జనసేన, టీడీపీతో కలిసి పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులతోపాటు బీజేపీలోని ముఖ్య నాయకులు భావించారు. కానీ, ఇందుకు కేంద్ర అధినాయకత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదు. గడిచిన కొన్నాళ్ల నుంచి ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకు రావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు సీట్లు రాకపోయినా పార్టీ కేడర్‌కు రాష్ట్రంలో ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందన్న భావనతో క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ స్థానాలు పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ఉద్ధేశంతో బీజేపీ అధిష్టానం ఉండడంతోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు.టీడీపీ, జనసేనతో పొత్తు ఉంటుందని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. బీజేపీ అధినాయకత్వం ఆదేశాలతో పార్లమెంట్ స్థానాలు పరిధిలో కార్యాలయాలు ఏర్పాటుకు ఆదేశాలు రావడం, మరో పక్క జనసేన, టీడీపీ అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమవుతుండడంతో పొత్తు లేనట్టేనన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొత్తు ఉంటటుందని ఆశించిన బీజేపీలోని కొందరు ముఖ్య నేతలు ఏం చేయబోతున్నారన్న చర్చ నడుస్తోంది. పార్టీ అభ్యర్థులను కొద్దిరోజుల్లో ప్రకటించే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విశాఖలోని ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు వంటి వారంతా ఉమ్మడిగా పోటీ ఉంటుందని బలంగా విశ్వసించారు. కానీ, బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు దానికి వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. బీజేపీ రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేయాలన్న ఆలోచన వెనుక బలమైన కారణం ఉన్నట్టు చెబుతున్నారు. బలమైన అభ్యర్థులతో పోటీలోకి వెళితే క్షేత్రస్థాయిలో బలంపై ఒక అంచనాకు వచ్చి.. 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ ఎప్పుడూ లెక్క పెట్టుకోలేదు. ఇక్కడ ఏ పార్టీ గెలిచినా తమకే సహకారాన్ని అందించేందుకు ఉవ్విళ్లూరుతున్న నేపథ్యంలో పొత్తుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటన్న భావనలో ఆ పార్టీ అగ్రనాయకత్వం ఉండడం వల్లే.. కలిసి పోటీ చేయడంపై అగ్రనాయకత్వం సానుకూలతను వ్యక్తం చేయడం లేదని ఆ పార్టీ ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఉన్న రాజకీయ సమీకరణాలు ప్రకారం పొత్తు లేనట్టే కనిపిస్తోంది.

# ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

## ప్రాంతీయ పార్టీల మెడకు బిగుస్తున్న ఉచ్చు

## ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం

## ఇదే జరిగితే బపలడేది కాంగ్రెస్ మాత్రమే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1 (శ్రీచక్ర) :**

ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కలో÷-పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ఈ క్రమంలో మరోమారు ఇడి ఆయనను విచారణల పేరుతో పిలుస్తూనే ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బీజేపీ వ్యూహం ఏ విధంగా ఉంటుందన్నదే ముఖ్యం. తెలంగాణలో మోదీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే.

# హిట్ అండ్ రన్ ఘటనలతో ఆందోళన

- ప్రమాదాల్లో బలవుతున్న అమాయక ప్రజలు




**హైదరాబాద్,ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

భాగ్యనగరంలోని వరుసగా జరుగుతున్న హిట్ అండ్ రన్ ప్రమాదాలతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. వాహనాలతో ఢీకొట్టి ఆపై ఆపకుండా పరారవుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా అనేక మంది అమాయక ప్రజలు బలవుతున్న పరిస్థితి. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. నగరంలో వారం రోజుల వ్యవధిలో రెండు హిట్ అండ్ రన్ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. బుధవారం జూబ్లీహిల్స్‌లో ఓ స్పోర్ట్స్ కార్ బీభత్సం సృష్టించింది. అతివేగంతో దూసుకొచ్చిన కారు.. రెండు బైక్‌లను ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం కారుతో యువకులు పరారయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్పోర్ట్స్ కారు గుంటూరుకు చెందిన వారిదిగా గుర్తించారు. బిక్కి అశోక్ పేరు మీద స్పోర్ట్స్ కార్ రిజిస్టర్ అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బిక్కి అశోక్ గుంటూరు కాటమురు ప్రాంతానికి చెందిన వ్యక్తి. దీంతో నిందితుల కోసం జూబ్లీహిల్స్ పోలీసుల బృందం గుంటూరుకు బయలుదేరింది. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మాదాపూర్‌లోని మేడికోవర్ ఆస్పత్రిలో అన్నా చెల్లెళ్లు ఉదయ్, సుష్మ (స్వీటీ) చికిత్స పొందుతున్నారు. ఉదయ్, సుష్మలకు మల్టిపుల్ ఫ్యాక్చర్స్ అయినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరికి ఐసీయూలో ఉంచి చికిత్స అందజేస్తున్నారు. ఈ ప్రమాదంలోనే గాయపడిన మరో వ్యక్తి ట్రీట్‌మెంట్ చేయించుకుని డిశ్చార్జ్ అయి వెళ్లిపోయినట్లు వైద్యులు తెలిపారు. కాగా.. జూబ్లీహిల్స్‌లో జనవరి 24 తెల్లవారుజామున జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదంలో బౌన్సర్ మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పెద్దమ్మగుడి వద్ద బైక్‌పై వెళ్తున్న వారిని అతివేగం దూసుకొొచ్చి కారు ఢీకొట్టింది. అనంతరం కారు ఆపకుండానే అక్కడినుంచి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బౌన్సర్ తారక్ రాం అక్కడికక్కడే మృతి చెందగా.. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో బైక్ 20 అడుగుల దూరంలో ఎగిరి పడిన దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ కేసులో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదం జరిగి వారం రోజులు గడవక ముందో మరో హిట్ అండ్ రన్ కేసు నమోదు అవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి





- **2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్**
- **దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా**
- **వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం**
- **పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం**
- **80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ధి**
- **పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు**
- **జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ**
- **ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన**
- **యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం**
- **లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కర ణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు. పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బ్జడెట్ ప్రసంగంలో వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బ్జడెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు. కరోనా సంక్షోభాన్ని దేశం అధిగమించిందని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చామన్నారు. చిన్న బ్జడెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారని అన్నారు. పదేళ్లలో ఇళ్ల నిర్మాణానికి ఎంతో కృషిచేశామని చెప్పారు నిర్మలా సీతారామన్. పదేళ్లలో దేశ ఆర్థికస్థితి ఉన్నతస్థాయికి చేరుకుందన్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి ఆలోచనా విధానం గ్రామ స్థాయికి చేరి సక్సెస్ అయ్యిందన్నారు. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పారు. గతంలో సామాజిక న్యాయం అనేది రాజకీయ నినాదదంగా ఉండేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనేది పనితీరుగా మారిందన్నారు. పేద మహిళ, యువత, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొచ్చారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పేదరికం నుంచి పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి కల్పించామన్నారు. జన్‌ధన్ అకౌంట్ల ద్వారా రూ. 34 లక్షల కోట్లు అందించామన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్ల మందికి ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. 2014లో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. సంస్కరణల పథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విజన్ గురించి వివరించారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోందని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదుర య్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్నారు ఆర్థిక మంత్రి. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయడం లో మోదీ ప్రభుత్వం విజయవంతమైందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించింది. పేదలు, మహిళలు, యువత, రైతుల సాధికారతపై మోదీ సర్కార్ దృష్టి పెడుతోందన్నారు. 4 కోట్ల మంది రైతులకు ఫసల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. 78 లక్షల మంది విక్రేతలకు పీఎం స్వానిధి పథకం కింద సహాయం అందించడం జరిగిందన్నారు. జన్ ధన్ ద్వారా నేరుగా రూ.34 లక్షల కోట్ల నగదు బదిలీ అయిందన్నారు నిర్మలా సీతారామన్. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 11.8 కోట్ల మంది రైతులకు ప్రభుత్వ సహాయం అందించామని, కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అన్నదాత ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన ప్రయోజనం 4 కోట్ల మంది రైతులకు అందించడం జరుగుతుంది. 300 యూనివర్శిటీలు స్థాపించి మూడో వంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు చూస్తున్నారని నిర్మలా సీతారామన్ అన్నారు. మోదీ సర్కార్ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతున్నాం. ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, గ్యాస్, ఆర్థిక సేవలు, బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆహార ధాన్యాల సమస్యలను పరిష్కరించామని, 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రాథమిక అవసరాలు నెరవేరాయి. దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆదాయం పెరిగింది. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది, ప్రజలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

## పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

**బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

దేశంలో టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్‌లో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25పై మంత్రి ప్రసంగించారు. దేశంలో ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ఆమె తెలిపారు. టూరిస్ట్ హబ్ గా లక్షద్వీప్ ను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. లక్షద్వీప్ లో టూరిజం అభివృద్ధికి మౌళిక వసతులను పెంచనున్నట్లు చెప్పారామె. టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అయోధ్యలో రామాలయం నిర్మించామని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. దేశంలో పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేస్తున్నామని..1000 కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చామని ఆమె తెలిపారు. దేశంలోని మరిన్ని నగరాలకు మెట్రో రైళ్లు విస్తరించనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కొత్త రోడ్, రైలు కారిడార్లను అందుబాటులోకి తెస్తున్నామని.. మూడు మేజర్ రైల్వే కారిడార్ల నిర్మాణం జరుగుతుందని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతమవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ క్రమంలో టైర్ 2, టైర్ 3 నగరాలను విమానాల ద్వారా అనుసంధానిస్తామని తెలిపారు. దీంతోపాటు లక్షద్వీప్‌లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని అన్నారు. భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీప సమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపరమైన వివాదం తర్వాత చాలా మంది భారతీయులు లక్షద్వీప్‌ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. 75 వేల కోట్ల రుణాన్ని వడ్డీ లేకుండా ఇచ్చామని ప్రస్తావించారు. ఎఫ్‌డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు. జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బ్జడెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఇందులో ప్రదర్శించనున్నారు. మౌలిక సదుపాయాల కోసం 11 శాతం ఎక్కువగా ఖర్చు చేయనున్నారు. జనాభా పెరుగుదలపై కమిటీని ఏర్పాటు చేశారు.

## మధ్యంతర బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

- **లోక్‌సభలో ప్రవేశానికి ముందుమంత్రి వర్గం భేటీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమై మధ్యంతర బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఈ ఏడాది ఏప్రిల్, మే మధ్య పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. బ్జడెట్‌కు ముందు నిర్మలా సీతారామన్ రాష్ట్రపతిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రికి స్వీటు తినిపించారు. అనంతరం అక్కడి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు చేరుకొని కేబినెట్ సమావేశంలో పాల్గొన్నారు. బడ్జెట్ నేపథ్యంలో పత్రులు పార్లమెంట్‌కు చేరుకున్నారు. మధ్యంతర బ్జడెట్ సందర్భంగా ఐఎంసీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ సమీర్ సోమయ్య మాట్లాడుతూ మధ్యంతర బ్జడెట్‌కు కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. దేశంలో యువ జనాభా ఎక్కువగా ఉందని.. వారికి నైపుణ్యం అవసరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ 6.5శాతం అంతకంటే వేగంగా వృద్ధి చెందేందుకు రక్షణ, అంతరిక్షం, వ్యవసాయ రంగాల్లో స్టార్టప్‌లను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ఆఫ్ ఇండియా కేవీ సుబ్రమణియన్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత పూర్తి బ్జడెట్‌ను జూన్, జూలైలో తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మధ్యంతర బ్జడెట్‌లో ఎక్కువ కేటాయింపులు ఉండకపోవచ్చన్నారు. ఆర్థిక వ్యవస్థ చాలా మంచి స్థితిలో ఉందని, 7.3 శాతం వేగంతో వృద్ధి చెందుతుందన్నారు.

## మొరార్జీ దేశాయ్ రికార్డు సమం చేసిన సీతరామన్

- **వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రతిపాదించిన నిర్మల**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

లోక్ సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అరుదైన రికార్డు సృష్టించారు. పార్లమెంట్ లో ఆమె బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఆరోసారి కావడం విశేషం. 2019 జూలై నుండి ఐదుసార్లు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆమె ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. దీంతో గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ తరువాత వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన అర్థిక శాఖ మంత్రిగా ఆమె అరుదైన ఘనత సాధించారు. మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రిగా 1959-1964 మధ్య ఐదు వార్షిక బ్జడెట్‌లు, ఒక మధ్యంతర బ్జడెట్‌ను సమర్పించారు. ఆయన గరిష్టంగా లోక్‌సభలో పదిసార్లు బ్జడెట్ సమర్పించారు. ఇక లోక్‌సభలో మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హాలు ఐదు సార్లు బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందిరా గాంధీ తరువాత పార్లమెంట్ లో బ్జడెట్ ప్రవేశ పెట్టిన రెండో మహిళా నిర్మలా సీతారామన్ కావడం విశేషం. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. 2014-15 నుండి 2018-19 వరకు వరుసగా ఐదు బ్జడెట్‌లను సమర్పించారు. 2019 ఫిబ్రవరి 1న పీయూష్ గోయల్ 2019-20 మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెడతారు. జూన్‌లో ఏర్పడే అవకాశం ఉన్న కొత్త ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించిన తుది బడ్జెట్‌ను జులైలో ప్రవేశపెట్టనుంది.

## బడ్జెట్‌కు ముందు కేంద్రం కీలక ప్రకటన

- **మొబైల్ విడిభాగాల దిగుమతి సుంకం తగ్గింపు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

మధ్యంతర బడ్జెట్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో ఉపయోగించి భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. మొబైల్ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. సిమ్ సాకెట్లు, మెటల్ భాగాలు, సెల్యులార్ మాడ్యూల్స్, ఇతర మెకానికల్ వస్తువులపై దిగుమతి సుంకాన్ని ఇప్పుడు 5 శాతం తగ్గించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. మిడిల్ కవర్, మెయిన్ లెన్స్, బ్యాక్ కవర్, జీఎస్ఎం యాంటెన్నా, పీయూ కేస్, సీలింగ్ గాస్కెట్, సిమ్ సాకెట్, స్క్రూలు, ఇతర ఎ÷-లాస్టిక్, మెటల్ మెటీరియల్‌లపై కూడా దిగుమతి సుంకాన్ని తగ్గించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో భారతదేశంలో ఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీలకు మరింత ఊరట కలుగనుండగా.. దిగుమతి సుంకం తగ్గడంతో మొబైల్‌ఫోన్ల ధరలు సైతం తగ్గే అవకాశాలున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (ఉ÷ుఖీఎ) నివేదికలో స్మార్ట్‌ఫోన్‌ల తయారీకి ఉపయోగించే ఎలక్ట్రానిక్స్ భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించవచ్చని పేర్కొంది. ప్రభుత్వం చర్య మేక్ ఇన్ ఇండియాను ఊతమిస్తుందని చెప్పింది.

## అయోధ్య రాముడు అందరివాడు

**అయోధ్య,ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

అయోధ్య ఆలయంలో బాల రాముడు విశేష పూజలు అందుకుంటున్నారు. రాములోరిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలి వస్తున్నారు. ఇతర మతాలకు చెందినవారు అయోధ్య చేరుకుంటున్నారు. వారిలో కొందరు ముస్లింలు ఉన్నారు. 350 మంది ముస్లింలు అయోధ్య రాములోరి దర్శనం కోసం వచ్చారు. రాష్ట్రీయ్ స్వయం సేవక్ మద్దతు గల ముస్లిం రాష్ట్రీయ మంచ్ నేతృత్వంలోని బృందం బయల్దేరింది. ముస్లిల బృందం లక్నో నుంచి కాలినడకన అయోధ్య చేరుకుంది. చలిలో 150 కిలోమీటర్లు కాలి నడకన వచ్చి తమ భక్తిని చాటుకుంది.

# వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు

- బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు
- వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లు
- మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

భారతదేశ వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ. 47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ. 30.80లక్షల కోట్లుగా అంచనా వేశారు. బ్జడెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.

బడ్జెట్‌లో వివిద శాఖలు.. పథకాలకు కేటాయింపుల ఇలా.. ఉన్నాయి.

మౌలిక వసతుల రంగానికి రూ. 11.11లక్షల కోట్లు
రక్షణశాఖకు రూ. 6.2లక్షల కోట్లు
రైల్వేశాఖకు రూ. 2.55లక్షల కోట్లు
హోంశాఖకు రూ. 2.03లక్షల కోట్లు
వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ. 1.27లక్షల కోట్లు
గ్రామీణాభివృద్ధి శాఖకు రూ. 1.77లక్షల కోట్లు
ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి
రూ. 2.78లక్షలకోట్లు
ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ. 2.13లక్షల కోట్లు
రసాయనాలు, ఎరువుల కోసం రూ. 1.68లక్షలకోట్లు
కమ్యూనికేషన్ రంగానికి రూ. 1.37లక్షలకోట్లు
గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ. 86వేలకోట్లు
ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ. 7500కోట్లు
పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ. 6,200కోట్లు
సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ. 6,903కోట్లు
సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ. 8500కోట్లు
గ్రీన్ హైడ్రోజన్‌కు రూ. 600కోట్లు

# మధ్యతరగతి ఇళ్ల కోసం హౌజింగ్ స్కీమ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

మధ్య తరగతికి కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. అర్హులైన వారికి ఇళ్ల కొనుగోలు, సొంతింటి నిర్మాణం కోసం హౌసింగ్ స్కీమ్ తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బస్తీలు, అద్దె ఇళ్లలో ఉండేవారి సొంతింటి కలను నిజం చేస్తామని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అలాగే, పీఎం ఆవాస్ యోజన కింద రాబోయే ఐదేళ్లలో 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సొంతింటి నిర్మాణం కోసం తీసుకొచ్చిన 'పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్' కరోనా కాలంలోనూ కొనసాగిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. 3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యాన్ని త్వరలో చేరుకోనున్నామని చెప్పారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదేళ్లూ ఈ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మొత్తం 2 కోట్ల ఇళ్లను నిర్మించనున్నట్లు వివరించారు. విద్యుత్ బిల్లుల నుంచి సామాన్య ప్రజలకు విముక్తి కలిగించేలా బ్జడెట్‌లో నూతన పథకాన్ని ఆర్థికమంత్రి ప్రకటించారు. దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు సరికొత్త రూఫ్‌టాప్ సోలారైజేషన్ స్కీమ్‌ను తీసుకురానున్నట్లు తెలిపారు. దీనివల్ల గృహ వినియోగదారులకు ఏటా రూ. 15వేల నుంచి రూ. 18 వేల వరకు ఆదా అవుతుందని తెలిపారు. ఈ పథకం గురించి అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# సుప్రీంను ఆశ్రయించిన సోరెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

జార్ఖండ్ మాజీ సీఎం, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేయడాన్ని సర్వోన్నత న్యాయస్థానం లో పిటిషన్ దాఖలు చేశారు. హేమంత్ సోరెన్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నాడు విచారిస్తామని హేమంత్ సోరెన్ లాయర్లు కపిల్ సిబాల్, అభిషేక్ మను సింఘ్వీలకు సమాచారం ఇచ్చింది. భూ ఆక్రమణ కేసులో ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు జార్ఖండ్ హైకోర్టులో హేమంత్ సోరెన్ పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ గురువారం ఉదయం 10.30 గంటలకు విచారించాల్సి ఉంది. అంతలోనే పిటిషన్‌ను హేమంత్ సోరెన్ వెనక్కి తీసుకున్నారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి హేమంత్ సోరెన్ న్యాయవాదులు తీసుకెళ్లారు. 'హేమంత్ సోరెన్ ఇలా అరెస్ట్ చేస్తే చేయడం సరి కాదు. సోరెన్ అరెస్ట్ విషయంలో ఈడీ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కారు.

# బడ్జెట్ రోజు ప్రత్యేక చీరలో నిర్మలాసీతారామన్

- తమిళనాడు చేనేత రామాబ్లూ ధరించిన ఆర్థికమంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

బడ్జెట్ ప్రకటించే రోజు దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో ప్రతి ఏడాది ఈ ప్రత్యేకమైన రోజున ఆమె ధరించే చీరలపైనా అందరి దృష్టి ఉంటుంది. గురువారం నిర్మలా సీతారామనర్ బడ్జెట్ ట్యాబ్ పట్టుకొని నీలంరంగు చీరలో కనిపించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీర.. గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీతో మెరిసిపోయింది. ఈ నీలివర్ణాన్ని తమిళనాడులో 'రామా బ్లూ' అని పిలుస్తారు. ఇటీవల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠకు సంకేతంగా ఆమె ఈ రంగు చీరను ధరించారు. మొత్తంగా అటు బెంగాల్, ఇటు తమిళనాడు సంప్రదాయాలను కలగలిపిన చీరతో ఆమె మరోసారి ప్రత్యేకత చాటుకున్నారు. ఆమె 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు తీసుకున్న దగ్గరి నుంచి ఈ రోజు వరకు చేనేత చీరే ధరిస్తున్నారు. వాటిపై తన ప్రేమను ఓ సందర్భంలో ప్రస్తావించారు కూడా. 'సిల్క్, కాటన్ ఏదైనా కానీ.. ఒడిశా చేనేత చీరలు నాకిష్టమైన వాటిలో ఒకటి. వాటి రంగు, నేత పని, ఆకృతి బాగుంటాయి' అని వెల్లడించారు. 2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్‌లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు. 2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు. ఇది ఆమె నిరాడంబరతకు నిదర్శమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. 2021లో ఎరుపు-గోధుమ రంగు కలగలిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే 'ఆస్పిరేషనల్ ఇండియా' థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు. 2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బ్జడెట్ పత్రాలు తెచ్చే సూట్‌కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకువచ్చారు.

# ఆదాయపన్ను విధానం యధాతథం

- పన్నుల స్లాబుల్లో కనిపించని మార్పులు
- రూ.7 లక్షల ఆదాయం వరకూ మినహాయింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

ఆదాయ పన్ను వర్గాలకు నిర్మలా సీతారామన్ తాత్కాలిక బడ్జెట్‌లో ఉపశమనం కలిగించే ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు లేవని తెలిపారు. గత ఏడాది ప్రతిపాదించిన కొత్త పన్ను విధానమే ఈసారి కూడా కొనసాగుతుందని, రూ. 7 లక్షల వరకూ ఎలాంటి పన్ను భారం ఉండదని చెప్పారు. ప్రత్యక్ష, పరోక్ష, దిగుమతి సుంకాలకు పాత పన్ను విధానమే కొనసాగుతుందని తెలిపారు. గత పదేళ్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగింది. రిటర్న్ 2.4 రెట్లు పెరిగాయి. పన్ను చెల్లింపుదారుల వాటాను దేశ సంక్షేమం, ప్రజల సంక్షేమానికి తెలివిగా ఖర్చుచేస్తామని వారికి హామీ ఇస్తున్నాను. పన్ను చెల్లింపుదారులు ఇస్తున్న సపోర్ట్‌కు అభినందిస్తున్నాను. ప్రభుత్వం పన్ను రేట్లను హేతుబద్ధం చేసింది. కొత్త పన్నుల పథకం కింద, రూ. 7 లక్షల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను ఉండదు. ఇందుకు ఎలాంటి పొదుపు, పెట్టుబడులతో పని ఉండదు. అంతకు మించి ఆదాయం కలిగిన వారికి శ్లాబుల ప్రకారం పన్ను వర్తిస్తుంది. గత ఏడాది ప్రతిపాదిత పాత పన్ను విధనంలో ఆదాయ పరిమితి రూ. 2.50,000 గానే ఉంటుంది. పాత పన్ను విధానంలోనూ పన్ను వర్తించే ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉన్నప్పుడు ఎలాంటి భారం ఉండదు. ప్రస్తుతం ఉన్న దేశవాళి కంపెనీల కార్పొరేట్ టాక్స్ రేటు 30 శాతం నుంచి 22 శాతం తగ్గించాం. నిర్దిష్టమైన కొత్త మ్యాన్యుఫ్యాక్టరింగ్ కంపెనీలకు పన్ను రేటు 15 శాతం చేశాం' అని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# నిరాశజనకంగా మోడీ బడ్జెట్

- విపక్షాల విమర్శల తూటాలు
- ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణంపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వారి 'మిత్ర కాల్'బడ్జెట్లో ఉద్యోగాలను సృష్టించే ఆలోచన లేదని, అలాగే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవటానికి ఎటువంటి ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించడానికి కేంద్రానికి ఎలాంటి రోడ్‌మ్యాప్ లేదని అన్నారు. మరోవైపు దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను పరిష్కరించేందుకు ఈ కేంద్ర బడ్జెట్ ప్రయత్నించడం లేదని కేరళ సీఎం పినరయి విజయన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మధ్యంతర బడ్జెట్‌పై డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ మాట్లాడుతూ బడ్జెట్లో ప్రత్యేకత ఏమీ లేదన్నారు. మెరుగైన భవిష్యత్తుకు సంబంధించి ఎలాంటి వాగ్దానాలు కనిపించడం లేదని చెప్పారు. వచ్చే పూర్తి బ్జడెట్ కోసం తాము ఎదురుచూస్తున్నామని, అయితే దానిని భారత్ కూటమి సమర్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మధ్యంతర బ్జడెట్‌ను డల్‌గా అభివర్ణించారు. ఈ బడ్జెట్ ఎక్కడుంది ఏదైనా ప్రకటన ఉందా అని ప్రశ్నించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఏదైనా ప్రయత్నం ఉందా? విదేశీ రుణాన్ని తగ్గించుకోవడానికి ఏమైనా పరిష్కారాలు ఉన్నాయా? ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గురించి ఏమైనా చెప్పారా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, రైతులు, కార్మికులు, యువత, మహిళల గురించి మాట్లాడే భారత బ్జడెట్ వస్తుందని తాము తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మధ్యంతర బడ్జెట్ పేరుతో మోదీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల లాలీపాప్ ఇచ్చిందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నీలభ్ శుక్లా మండిపడ్డారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యల పరిష్కారానికి ఎలాంటి బ్లూప్రింట్‌ను సమర్పించని ఈ బడ్జెట్ ప్రభుత్వానికి ఇష్టమైన పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

# బడ్జెట్ ఎంతగానో నచ్చింది:ఆనంద్ మహీంద్రా

**హైదరాబాద్, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సమకాలీన విషయాలపై తనదైన శైలిలో స్పందిస్తుంటారు. తాజాగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పైనా ఆయన స్పందించారు. ఈ బడ్జెట్ తనకు ఎంతగానో నచ్చిందని అన్నారు. బడ్జెట్ లో కొన్ని కీలక అంశాలను ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రస్తావించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంపై కూడా స్పందించారు. కుటుంబ బడ్జెట్ కు కేంద్ర బడ్జెట్ కు ఉన్న పోలికను కూడా పేర్కొన్నారు. బడ్జెట్ అనగానే మనం అంచనాలు పెంచేసుకుంటున్నాం. బోలెడన్నీ పథకాలు, వాస్తవవిరుద్ధమైన ఆశలు పెట్టేసుకుంటున్నాం. బడ్జెట్ లో ప్రతిసారీ భారీ పథకాలు, విధానపరమైన మార్పులు ఉండాల్సిన అవసరం లేదు. ఇలాంటివి ఏడాది పొడుగూనా జరుగుతూ ఉండాలి. సాధారణ కుటుంబాల బడ్జెట్ లాగానే కేంద్ర బడ్జెట్ కూడా రాబడి పోబడులను సమీక్షించుకునేందుకు ఓ అవకాశం. ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన సమయం. మనకున్న వనరులకు లోబడి . జీవించేందుకు ప్రయత్నిస్తూ, భద్రమైన భవిష్యత్తుపై పెట్టుబడులు పెడితే మనపై మనకు నమ్మకం పెరుగుతుంది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు మనపై నమ్మకం పెరుగుతుంది. గత కొన్నేళ్లుగా నేను చెబుతున్నది ఇదే' అని ఆయన సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. తక్కువ నిడివి గల బడ్జెట్ ప్రసంగాల్లో ఇదీ ఒకటని మెచ్చుకున్న ఆయన, బ్జడెట్ అంశాలను కాన్ఫిడెంట్‌గా వినిపించారంటూ ప్రశంసించారు. ఎన్నికల వేళ బ్జడెట్‌లో ప్రజాకర్షక పథకాలు లేకపోవడంపై కూడా ఆనంద్ మహీంద్రా హర్షం వ్యక్తం చేశారు. ద్రవ్యలోటు విషయంలో అనుకున్న లక్ష్యం కంటే మెరుగైన ఫలితం సాధించామని, ఆర్థిక వ్యవస్థ నిర్వహణ పరంగా చూస్తే ఇది మంచి విజయమని వ్యాఖ్యానించారు. టాక్సులు, డ్యూటీల్లో పెద్దగా మార్పులు లేకపోవడాన్ని ఆనంద్ మహీంద్రా ప్రస్తావించారు. వ్యాపారస్తులు ఇలాంటి సుస్థిరతనే కోరుకుంటారని చెప్పారు. పన్ను-జీడీపీ నిష్పత్తి అధికంగా ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించిన మహీంద్రా.. ఇది దేశానికి ఆర్థిక స్థిరత్వాన్ని ఇస్తుందని, అవసరమైన సందర్భాల్లో నిధుల లభ్యతను కూడా పెంచుతుందని అన్నారు. తన బడ్జెట్ గొప్పదనాన్ని కేంద్ర మంత్రి ఘనంగా చెప్పుకోవాలని కూడా ఆయన సూచించారు. ఇక బడ్జెట్‌లోని ప్లాన్స్‌ను మరింత నమ్మకంతో అమలు చేయచ్చంటూ ముగించారు.

# అసెంబ్లీలో సందడి వాతావరణం

- కెసిఆర్‌కు ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు


**హైదరాబాద్, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

అసెంబ్లీకి కేసీఆర్ వస్తున్నారన్న వార్త నేపథ్యంలో బీఆర్ఎస్, కేసీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో అసెంబ్లీకి చేరుకున్నారు. దీంతో, అసెంబ్లీ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కేసీఆర్ అసెంబ్లీ లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపడతారా లేదా అన్న అంశంపై బీఆర్ఎస్ వర్గాల్లో రకరకాల ప్రచారం జరిగింది. ఆయన మెదక్ ఎంపీ సీటుకు పోటీ చేస్తారని అనుకున్నారు. రేవంత్ రెడ్డి సభా నాయకుడిగా ఉంటే ప్రతిపక్ష నేతగా ఉండటానికి కేసీఆర్ ఇష్టపడరని అనుకున్నారు. కానీ ఇటీవలి కాలంలో కేసీఆర్ కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తారని కాంగ్రెస్ సంగతి తేలుస్తారని అన్నారు. ఫిబ్రవరిలో పులి బయటకు వస్తుందని కేటీఆర్ తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే.. ఫిబ్రవరి ఒకటో తేదీనే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. తర్వాత కేటీఆర్ చెప్పినట్లుగా రాజకీయం మారుతుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. బాత్ రూంలో జారి పడటంతో తుంటికి గాయమైన కేసీఆర్ స్టిక్ సాయంతో మెల్లగా నడుస్తున్నారు. కొత్త బెంజ్ కారులో వచ్చిన ఆయనకు అసెంబ్లీ వద్ద పార్టీ నేతలు స్వాగతం పలికారు. కెసీఆర్ వెంట బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పల్లా రాజేశ్వరరెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదనాచారి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. కేసీఆర్ తన చాంబర్ లో ప్రత్యేక పూజల అనంతరం స్పీకర్ కార్యాలయంకు వెళ్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే ప్రమాదవ శాత్తూ కేసీఆర్ గాయపడటంతో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స అనంతరం ఆరు నుంచి ఎనిమిది వారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు నెలలుపాటు గజ్వేల్ వ్యవసాయ క్షేత్రంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడు కర్ర సాయంతో వైద్యుల పర్యవేక్షణలో నెమ్మదిగా నడుస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో కేసీఆర్ అసెంబ్లీకి చేరుకొని, శాసనసభాపక్ష నేతగా ఆయనకు కేటాయించిన చాంబర్ లో కేసీఆర్ ముందుగా పూజలు చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ ఛాంబర్ కు చేరుకొని మధ్యాహ్నం 12.40 గంటలకు కేసీఆర్ శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు.

# అరుదైన ఛాతిలోని గడ్డకు వీడియో ద్వారా ఆపరేషన్

**కర్నూలు, ఫిబ్రవరి 1(శ్రీచక్ర):**

పద్మ అనే 15 ఏళ్ల అమ్మాయి టెన్త్ క్లాస్ చదువుతూ ఉంది.. అమ్మాయికి చాతిలో గడ్డ వచ్చింది. అది గుండె పక్కలో ఉంది.. గుండె వెనుక భాగంలో న్యూరో ఫైబ్రోమా అని పిలవబడే ఈ గడ్డ నరాల నుంచి వస్తుంది. వారిది డోన్ దగ్గర దొరపల్లి అనే గ్రామం వ్యవసాయ కూలీలు. నా దగ్గరికి వచ్చినప్పుడు నేను ఈమెకు మామూలుగా ఓపెన్ ఆపరేషన్ చేస్తే ఒక రెండు నెలల్లో పరీక్షలు రాయడం కష్టమవుతుంది.. ఏదైనా ఒక కొత్త పద్ధతిలో అధునాతన పద్ధతిలో చేయాలి అని నిర్ణయించాను.. వీఏటీఎస్ వీడియో అసిస్టెడ్ తోరాసిక్ సర్జరీ అనేది ఇటు వంటి గడ్డలు తీయడానికి ఒక అధునాతన పద్ధతి.ఈ పద్ధతిలో ఐదు మిల్లీమీటర్ల 3 చిన్న గాట్ల ద్వారా చాతిలోకి టెలిస్కోప్ ను పంపించి దానిని వీడియోలో చూస్తూ ఆపరేషన్ చేయడం వలన తొందరగా కోలుకుంటుంది.. మరియు పెద్ద గాయం ఉండదు కావున పేషెంట్ కు చాలా కంఫర్ట్ గా ఉంటుంది.. తర్వాత రికవరీ ఈజీగా అవుతుంది.. మరియు తొందరగా పరీక్షలకు ప్రిపేర్ కావడానికి వీలుగా ఉంటుంది. ఇకపోతే ఈ ఆపరేషన్ అనేది చాలా అరుదుగా చేస్తూ ఉంటాము.. ఓ మూడేళ్ల కింద ఈ పద్ధతిలో థైమెక్టమి అనే ఆపరేషన్ చేశాం.. దీనిని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో చేయాలంటే చాలా కష్టం.. దీనికి ఆరోగ్యశ్రీ నుంచి స్పెషల్ గా అనుమతి తీసుకున్నాము.. ఈ టెలిస్కోప్ ద్వారా ఆపరేషన్ చేయడము అనేది ఛాతిలో గడ్డలకు చాలా అరుదుగా మన తెలుగు రాష్ట్రాలలో చేస్తారు. దీనికి ఆరోగ్యశ్రీలో మామూలుగా ఓపెన్ ఆపరేషన్కు ఇచ్చే పర్మిషన్ ఏ ఇచ్చారు.. కానీ మేము ఇది ప్రైవేటు లో 3 లక్షల ఖరీదైన గాని దీనిని అదే 60,000ప్యాకేజీ లోనే చేశాం.. ఎందుకంటే మాది ప్రభుత్వ ఆసుపత్రి కదా.. రోగులకు ఏది మంచిదనిపిస్తే అది చేసే స్వాతంత్రం మా డాక్టర్లకు ఉంటుంది. పద్మమ్మకు ఆపరేషన్ చాలా బాగా జరిగింది.. బ్లడ్ లాస్ కూడా చాలా తక్కువగా ఉంది.. చిన్న కోత ద్వారా వీడియో ద్వారా ఆపరేషన్ చేయడం వల్ల పేషంట్ వెంటనే కొలుకుంది.. ఒక రోజులోనే లేసి నడుస్తూ ఉంది.. వాళ్ళ అమ్మ నా దగ్గరికి వచ్చి సార్ మేము బీదవారము అయినా కానీ మీరు మాకు ఇంత పెద్ద




ఆపరేషన్ చేశారు ..మాకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపింది. ఆ అమ్మాయి తొందరగా కోలుకుంటుంది, ఇక బాగా చదివి టెన్త్ క్లాస్ పరీక్షలు మంచిగా రాయాలి అని చెప్పాను.. పాప చాలా హుషారు సార్ బాగా చదువుకుంటుంది అని చెప్పింది.. ఒక డాక్టర్ గా మనకు అంతకంటే ఏం కావాలి ఒక పేషెంట్ ను తొందరగా మనము డిశ్చార్జ్ చేసి ఆ పేషంట్ కు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా పరీక్షలకు తొందరగా వెళ్లేటట్లు చేయగలిగాము అనే సంతృప్తి నాకు కలిగింది. ఈ ఆపరేషన్ చేయడంలో నాకు సహకరించిన మా మిత్రుడు సీతారామయ్యకు మరియు మా వైద్య బృందానికి మరియు నర్సింగ్ సిబ్బందికి మిగతా సపోర్టింగ్ స్టాప్ కు నా కృతజ్ఞతలు.

**డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి**

**గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు**

**ప్రభుత్వ సర్వజన వైద్యశాల,కర్నూలు**

# రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తాం

- **కర్లపూడి గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యేకి హామీ**





**కోట, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తామని కర్లపూడి గ్రామస్తులు అన్నారు.ఈ సందర్భంగా కర్లపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జరుగుమల్లి. కోటేశ్వరరావు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ని కలిసి టిడిపి బలోపేతనానికి తమ వంతు కష్టపడి పని చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడంతో వారందరికీ టిడిపి కండువా కప్పారు. గూడూరు నియోజకవర్గంలో తమ గెలుపు కోసం మీరందరూ కష్టపడి పని చేయాలనీ చెప్పినట్లు వారు తెలిపారు.అంతేకాకుండా నారా చంద్రబాబు నాయుడు ని మన రాష్ట్రానికి మరలా ముఖ్యమంత్రిని చేయడానికి గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పేర్నాటి.కరుణాకర్ రెడ్డి, పేర్నాటి.శ్రీనివాసులు రెడ్డి,కర్లపూడి.శ్రీనివాసులు, కర్లపూడి.రాంబాబు,వెంకటకృష్ణయ్య,వెంకటేశ్వర్లు, పోతుగుంట. శ్రీనివాసులు, జరుగుమల్లి చెంచు కృష్ణయ్య,సంతోష్, పర్వతాల.లింగయ్య,తదితర కర్లపూడి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పురుడుపోసిన 108 సిబ్బంది



**చింతూరు, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

పురిటినొప్పులు తాళలేక ఇబ్బంది పడుతున్న మహిళకు 108 సిబ్బంది పురుడుపోసి తల్లి,బిడ్డను రక్షించడం జరిగింది.ఈ ఘటన చింతూరు మండలం వేములరాయి గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.వేములరాయి గ్రామానికి చెందిన మొడుకు.గంగమ్మ కు గురువారం తెల్లవారుజాము మూడు గంటల సమయంలో పురిటినొప్పులు మొదలయ్యాయి. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు చింతూరు 108కి సమాచారం ఇచ్చారు.దింతో 108 సిబ్బంది హుటా హుటిన అంబులెన్స్ వేసుకుని వేములరాయి గ్రామానికి చేరుకున్నారు. పురిటినొప్పులు పడుతున్న గంగమ్మను అంబులెన్స్ ద్వారా చింతూరు ఏరియా వైద్యశాలకు తరలిస్తున్నారు.ఈ సమయంలో గంగమ్మకు పురుటినొప్పులు అధికమవడంతో అంబులెన్స్ ను రహదారి పక్కన ఆపి ఈఎంటి ప్రతాప్, పైలట్ ప్రసాద్,108 సిబ్బంది ఆశ, సుజాత లు పురిటినొప్పులు పడుతున్న గంగమ్మ బాధను అర్థం చేసుకొని ఆమెకు డెలివరీ చేయడం జరిగింది. గంగమ్మ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి,బిడ్డ క్షేమంగా బయటపడ్డారు.తల్లి, బిడ్డ లను ప్రథమ చికిత్స నిమిత్తం 108 సిబ్బంది చింతూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.ఆపదలో ఉన్న మహిళకు పురుడుపోసి తల్లి, బిడ్డను కాపాడిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

## పండ్లుతో మంచి ఆరోగ్యం, జంక్‌ఫుడ్‌తో అనారోగ్యం

**కోట, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా" ఫ్రూట్స్ డే " సెలెబ్రేషన్స్ శ్రీ విద్యానికేతన్ సంస్థల కరస్పాండెంట్ పసుపులేటి.కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం విద్యార్థులకు పుస్తకాల్లోని పాఠాలతో పాటు లోక విజ్ఞానంతో పాటు ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలనే ఉద్యేశంతో శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థులకు ఫ్రూట్స్ డే కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా చేపట్టారు.ఈ కార్యక్రమం లో భాగంగా చిన్నారులు వారి తరగతి గది ని రకరకాల పండ్లు ఆకృతులతో అలంకరించి వారు తీసుకొని వచ్చిన వివిధ రకాల పండ్లను ప్రదర్శించి ఆ పండ్లు యొక్క ప్రాముఖ్యత ను ఆంగ్లంలో ఎంతో చక్కగా వివరించారు. అలాగే రకరకాల పండ్లు ఆకృతి లో ఉన్న దుస్తులు ధరించి నృత్యాలు చేసి అందరిని అలరించారు.అనంతరం విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి.కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయసు నుంచే ఆరోగ్యం పట్ల అవగాహన ఉండటం చాలా అవసరమని ఇటువంటి కార్యక్రమాల వలన చిన్నారులు జంక్ ఫుడ్ ల జోలికి పోకుండా పండ్లు తినడం ద్వారా సరైన పోషకాలు పొంది ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టిస్తారని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎంతో చక్కగా తయారైన విద్యార్థులను సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులకు చక్కని తర్ఫిదును ఇచ్చిన ఉపాధ్యాయునీలు మమత, నిరూపమ,ప్రోగ్రామ్ ఇంచార్జి షేక్ భానులను అభినందించారు. ఈ కార్యక్రమం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తపరిచారు.


## ముడియాల కాశమ్మ పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు



**పామూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

వైసిపి సీనియర్ నాయకులు జిల్లా రైతు అధ్యక్షులు ముడియాల అనంతరెడ్డి మాతృమూర్తి కాశమ్మ పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ఒమేగా విద్యా సంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ శంషుర్ , గట్ల విజయభాస్కర్ రెడ్డి, గోపిరెడ్డి, ఓగురి ఏడుకొండలు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## కల్లూరి రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ షంషూర్



**పామూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒమేగా విద్య సంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని ఒమేగా విద్యా సంస్థల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మండల వైఎస్ఆర్సిపి సేవాదళ్ అధ్యక్షులు షేక్ శంసూర్ పలువురు ఆయన మిత్రులతో కలిసి ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షంసూర్ మాట్లాడుతూ గొప్ప ఉన్నత స్థితిలో ఉన్న సాధారణ జీవనం గడుపుతూ మండలంలో వైసీపీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కల్లూరి రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి రాంబాబు



**పామూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒమేగా విద్య సంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని ఒమేగా విద్యా సంస్థల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మండల మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, వైఎస్ఆర్సిపి సేవాదళ్ అధ్యక్షులు షేక్ శంసూర్ పలువురు మిత్రులతో కలిసి ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప ఉన్నత స్థితిలో ఉన్న సాధారణ జీవనం గడుపుతూ మండలంలో వైసీపీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కల్లూరి రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి, యాదాల



**పామూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒమేగా విద్య సంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని ఒమేగా విద్యా సంస్థల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వైసిపి నాయకులు కోటపాటి రవికుమార్ రెడ్డి పలువురు మిత్రులతో కలిసి ఆయనను ఘనం గా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప ఉన్నత స్థితిలో ఉన్న సాధారణ జీవనం గడుపుతూ మండలంలో వైసీపీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి






● సిఐ జూపల్లి వెంకటరత్నం

**చింతూరు, ఫిబ్రవరి1(శ్రీచక్ర):**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్రం పరకాల సిఐ జూపల్లి.వెంకటరత్నం సూచించారు.చింతూరు వాసి అయిన జూపల్లి వెంకటరత్నం తెలంగాణ రాష్ట్రం పరకాలలో సిఐగా విధులు నిర్వహిస్తున్నారు.గురువారం వెంకటరత్నం తన స్వగ్రామం అయిన చింతూరుకు రావడం జరిగింది.చింతూరులో సకినా బ్రదర్స్ నిర్వహిస్తున్న సకినా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను సీఐ జూపల్లి. వెంకటరత్నం తిలకించడం జరిగింది.మ్యాచ్ లలో గెలుపొందిన జట్లను అభినందించి,మెరుగైన ఆటను ప్రదర్శించిన క్రీడాకారులకు మెడల్స్ బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ వెంకటరత్నం మాట్లాడారు.క్రీడల వలన క్రీడాకారుల మధ్య మైత్రి బంధం బలపడుతుందని,లీడర్ షిప్ క్వాలిటీస్ అలవర్చుకోవడం జరుగుతుందని అన్నారు.క్రీడల సమయంలో క్రీడాకారులు మధ్య స్నేహబంధం ఏర్పడి పరిచయాలు మెరుగుపడతాయని అన్నారు.క్రీడల వలన ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు.మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సకినా బ్రదర్స్ ను జూపల్లి.వెంకటరత్నం అభినందించారు. చింతూరులో క్రికెట్ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్న ప్రదీప్ కుమార్ ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్బర్ అలీ,గణేష్,రియాజ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఇందిరా నగర్‌లో దొంగలు చోరీ





**గూడూరు రూరల్, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

రెండోపట్టణ పరిధిలోని 25వ వార్డులో ఉన్న ఇందిరా నగర్‌లో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న దీపిక ఇంటికి తాళాలు వేసి సమీపంలో ఉన్న తల్లి ఇంటికి వెళ్ళింది 1, 56 వేల రూపాయలు మరియు నగదు,వెండి వస్తువులు అపహరణ. దీంతో వాలంటీర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరిస్తున్న రెండో పట్టణ పోలీసులు ఆమె భర్త లేని రోజుల్లో ఆమె తల్లి వద్దనే ఉంటుంది.ఇది గుర్తించిన దొంగలు రాత్రి తాళాలు పగుల గొట్టి ఇంట్లోకి జొరబడ్డారు ఇంట్లో దాచిన లక్షా 56 వేల రూపాయల నగదుతో పాటు కొన్ని వెండి వస్తువులను అపహరించి ఉడాయించారు.పక్కనే ఇంట్లో కూడా చోరీకి యత్నించారు.కానీ వస్తువులు పోలేదని తెలిసింది.యధా విధిగా గురువారం ఇంటికి వెళ్ళిన వాలంటీర్ దీపిక చోరీ జరిగిందని గుర్తించింది.వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలికి పోలీసులు చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సునీల్ అన్న గెలుపే లక్ష్యం

● కర్లపూడి రాంబాబు వెల్లడి

**కోట, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గంలో టిడిపి తరఫున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మె







ల్యే పాశం.సునీల్ కుమార్ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని టిడిపి నాయకులు కర్లపూడి రాంబాబు అన్నారు.ఈ సందర్భంగా గురువారం కర్లపూడి.రాంబాబు మాట్లాడుతూ సునీల్ అన్న అందరితో కలిసి మెలిసి ఐక్యంగా ఉండే మనస్తత్వం కలిగిన వ్యక్తి అని గుర్తు చేస్తూ రానున్న ఎన్నికల్లో గూడూరు టీడీపీ ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా గూడూరు నియోజకవర్గంలో ఉండే టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో ఉండే ప్రజలకు అవగాహన కల్పించి టిడిపి పార్టీకి ఓటు వేసే విధంగా చైతన్య పరచాలని తెలియ జేశారు. అంతేకాకుండా గత టిడిపి ప్రభుత్వంలో మరెన్నో విధాలుగా అభివృద్ధి చేసిన పరిస్థితి ఉందన్నారు.ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టేసి నవరత్నాలంటూ కుంటిసాకులు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు.ఇటీవలన సంభవించిన మిఛాంగు తుఫాన్ లో అర్హులైన బాధితులకు న్యాయం జరగలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో అన్ని గ్రామాల్లో ఉండే ఆయా వైసీపీ నాయకులు పెత్తందారులుగా నిలవడం జరిగిందన్నారు.దీంతో అర్హులైనటువంటి బాధితులకు న్యాయం జరగక లబోదిబోమని అంటూ ఎవరికీ చెప్పలేని పరిస్థితుల్లో మౌనంగా ఉండిపోయారన్నారు. ఇప్పటికైనా ప్రజలు క్షుణ్ణంగా పరిశీలించి రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వాన్ని దక్కించుకునేలా ఆలోచించాలని గుర్తు చేశారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

కనిగిరి పట్టణాన్ని దశల వారీగా అభివృద్ధి చేసి ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.గురువారం పట్టణంలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మున్సిపాలిటీకి ప్రత్యేక శ్రద్ధ వహించారని పట్టణములోని పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మెరుగుపరుస్తుందని అన్నారు. గత పాలకులు మున్సిపాలిటీకి వచ్చిన నిధులు మింగేసి ఉన్నంతసేపు మున్సిపాలిటీ నిధులు స్వాహా పై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై చూపలేదని దీంట్లో కోట్ల నిధులను ముగించారన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అవసరం మేరకు నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వర రావు,శానిటరీ సెక్రటరీ లోకేష్ పవన్ మస్తాన్ స్థానిక నాయకులు షఫీ ఖాసింశా మున్సిపల్ కార్మికులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పోకా నాయుడు

● నిజం గెలవాలి కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**కనిగిరి, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**



టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి మాన్యశ్రీ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని టి ఎన్ ఎస్ వి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన సందర్భంలో పలువురు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతి చెందారు అట్టి కుటుంబాలను ఆదుకునేందుకు నారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలవాలని కార్యక్రమంతో బాధిత కుటుంబాలను ఓదార్పు చేసే కార్యక్రమం విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులో నిజం గెలవాలి కార్యక్రమం గురువారం ఆమె చేపట్టారు ఈ సందర్భంగా నిజం గెలవాలి కార్యక్రమంలో నేను పాల్గొని భువనేశ్వరి గారికి అభినందిస్తూ పుష్పగుచ్చం అందజేశాను ఈ సందర్భంగా మాట్లాడుతూ మన టిడిపి సోషల్ మీడియా వేదికగా అధికార పార్టీ చేస్తున్న అరాచక అక్రమాలపై ప్రజలను చైతన్యపరిచి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆమె సూచించినట్లు పోక నాయుడు తెలిపారు.

## తెలుగుదేశం కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన నారా భువనమ్మ

● ఘన స్వాగతం పలికిన నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజిత్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు



**ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని కొండాపురం మండలం లో గానుగపెంట గ్రామము నందు గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనమ్మ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ముందుగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజిత్, మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం 14.09.23న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ సమయంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త, చంద్రబాబు అభిమాని తాటిపర్తి సుధాకర్ తీవ్ర మనస్థాపానికి గురై, గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. దాంతో వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. అందులో భాగంగా గురువారం నాడు నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనమ్మ విచ్చేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చెక్ రూపంలో అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులలో ఆత్మస్థర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడు పార్టీ, అండగా ఉంటుందని భరోసానివ్వడం జరిగినది.అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ సైతం, ఘటన జరిగిన వెంటనే తమకు అండగా ఉండటం, ఆర్థిక సహాయం చేసిన విషయాన్నీ భువనమ్మతో బాధిత కుటుంబం తెలిపారు. ఇలా నేడు స్వయానా నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి రావడం వారికి ఎంతో ధైర్యాన్ని కలిగించిందని బాధిత కుటుంబ సభ్యులు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వర్యులు పనబాక లక్ష్మి, ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖరరెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల్ బాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, తాళ్లపాక అనురాధ, వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



# సత్యవేడు వైసీపీ కార్యకర్తల్లో గందరగోళం

- నిన్న ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనతో ఆశ్చర్యానికిలోనై నివ్వరపోయిన క్యాడర్
- అసలు వైసీపీ అధిష్టానం లో ఏం జరుగుతుంది.?

**సత్యవేడు, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

రాష్ట్రానికి మారుమూల ఉన్న సత్యవేడు నియోజకవర్గ పరిస్థితులపై రాజకీయ, సామాజిక, అంచనాలు తప్పయా.? దశాబ్దాలుగా రిజర్వ్ నియోజకవర్గమైన సత్యవేడులో అర్హులైన నాయకులు ఎవరూ లేరా?, ఉన్న వారికి ఆ అర్హత లేదని అధిష్టానం భావిస్తుందా.? లేక శాసిస్తుందా.? అసలేం జరుగుతుంది వారి లెక్కలేంది.? అని క్యాడర్ చర్చించుకుంటుంది. టిడిపి పరిస్థితి కూడా దాదాపు ఇదే. ఓ నాయకుడిని ఎన్నుకొని ఎన్నికల బరిలో దింపేముందు ఆ ప్రాంతం స్థితిగతులు, పరిస్థితులు,అక్కడి సమస్యలు,అవసరాలు, అక్కడి వనరుల ప్రాముఖ్యత, సమస్యలపై అవగాహన ఉన్న వారిని బరిలోకి దింపాలని అనుకుంటే ప్రజల్లో ఆ పార్టీకి గానీ వారి కీలక నాయకులకు గాని ప్రజల్లో ఆదరణ పెరిగే అవకాశాలు ఉన్నాయి. అంతేగాని నియోజకవర్గంలో పరిచయమే లేని వ్యక్తి ఇక్కడి పరిస్థితులపై సమస్యలపై అవగాహన లేని వ్యక్తులను అభ్యర్థులుగా ప్రకటిస్తే, స్థానికంగా ప్రజలు ఏ లెక్కలు వేసుకోవాలి.ముఖ్యంగా ఆ క్యాడర్ లో జరుగుతున్న చర్చ ఇదే. ఏది ఏమైనా రాష్ట్రానికి సరిహద్దులో మారుమూల ఉన్న సత్యవేడు నియోజకవర్గం అంటే ఏ పార్టీకైనా సరే కేవలం బయటి నిరుద్యోగ రాజకీయ నాయకులకు ఉపాధి కేంద్రంగా మారింది అనేది వాస్తవం. చరిత్ర ఇదే చెప్తోంది.ఆయా రాజకీయ పార్టీలు తమ గెలుపోటముల వేదికగా వాడుకుంటున్నారే తప్ప ఇక్కడి ప్రజల పరిస్థితులు స్థితిగతులు వనరులు వాటి విలువ ప్రాముఖ్యత ఇక్కడి ప్రజలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి అని అనుకోవటం లేదనేది చరిత్ర చూపిస్తున్న వాస్తవం.ఏ పార్టీకైనా సరే నియోజకవర్గానికి సంబంధించిన వరకు ఇక్కడ అర్హులైన వారు లేరనుకుంటున్నారా,లేక వాళ్ళని పరిగణంలో తీసుకోవటం లేదా,ఏ పార్టీలోనైనా సరే నియోజకవర్గాన్ని జల్లెడ పట్టే నాయకులు సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు వాక్చాతుర్యం ఉన్న నాయకులు ప్రజాధరణ కలిగి ఓటు బ్యాంకు కలిగిన నాయకులు గ్రామ గ్రామంలో గల్లీ గల్లీకి ఉన్నారనేది కూడా వాస్తవం. అలాంటివారు నియోజకవర్గ ప్రజా ప్రతినిధి అయితే పాలనపరమైన వ్యవహారాలలో ప్రజలను అక్కున చేర్చుకొని అభివృద్ధి కార్యక్రమాలలో చొరవ పెరిగి తన అత్యుత్తమ సేవలను ప్రజలకు అందించగలుగుతాడనే ఆలోచన ఈ మేధావి నాయకులకు తెలియదా, ఏ పార్టీ అయినా సరే ఒక రిజర్వు నియోజకవర్గంలో ఒక స్థిరమైన నాయకుడ్ని అందించలేకపోవడం వల్ల వైఫల్యమే.కుప్పం నియోజకవర్గానికి ఒక స్థిరమైన నాయకుడు ఉన్నాడని ప్రజలు భావిస్తున్నట్లే, పులివెందులకు ఒక స్థిరమైన నాయకుడు ఉన్నాడు,శాశ్వత రాజకీయాలు చేస్తున్నాడు అనే భావన వారిలో ఉన్నట్లే,సత్యవేడు నియోజకవర్గంలో ప్రజలకు ఉండదా,ఆ హక్కు వారికి లేదా ఆ ఆలోచనలతో తమ అధిష్టాన కార్యాలయాల వర్క్ షాప్ నుండి స్థానిక నాయకులను తయారు చేయలేరా.విచిత్ర పరిస్థితి ఏమిటంటే నియోజకవర్గంలో ఏ పార్టీలోనైనా సరే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తికి మరొకసారి అవకాశం దొరక్క పోవడం కొసమెరుపు. వీరందరూ దాదాపు బయటి వారే,వీరందరూ నియోజకవర్గంలో శాశ్వత రాజకీయాలు చేయాలని అనుకున్న వారు కాకపోవడం కొసమెరుపు.




# ఎమ్మెల్యేని కలిసిన నూతన కమిషనర్



**ఆత్మకూరు నియోజకవర్గం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని ఆత్మకూరు మున్సిపాలిటికి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలోని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమానికి తమ పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కమిషనర్ కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని, తమ పూర్తి సహాయసహకారాలు ఉంటాయని, తాగునీరు, పారిశుధ్యం తదితర విషయాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ ఖాసీం తదితరులు ఉన్నారు.

# మరెమ్మ దేవి గ్రామ దేవత ఉత్సహాలో పాల్గొన్న మంత్రాలయం తేదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, రామకృష్ణా రెడ్డి



**కౌతాళం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఈరోజు కోసిగి మండలం నందు చట్నీ చిరుతపల్లి జరిగిన గ్రామ దేవత మారెమ్మ దేవి ఉత్సహాల్లో పాల్గొని దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయుష్షు అరోగ్యలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని,జగనాసురా అనే నరకాసుర నుండి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కాపాడాలని,సుభిక్ష ఆంధ్రరాష్ట్ర కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు చంద్రన్న పాలన రావాలని కోరారు. తదుపరి కబడ్డీ పోటీ నందు గెలుపొందిన జట్టుకు నగదు బహుమతి అందచేశారు.ఈ కార్యక్రమనికి గ్రామ నాయకులు డప్పులతో ఘనంగా అహ్వనము పలికారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు శ్రీరాములు,చిన్న సిద్ధయ్య, లక్ష్మయ్య మరియు లక్కే గోవిందు, వెంకటేష్,నాయకులు,కార్యకర్తలు,జనేనికులు మొదలగు తెలుగు యువత పెద్ద హెత్తున పాల్గొన్నారు.

# శ్రీశైలంలో లేకేశ్ దంపతుల పూజలు

- ఆలయ మర్యాదలతో స్వాగతించిన అధికారులు

**శ్రీశైలం, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**



శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారిని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయం వద్ద లోకేశ్‌తో పాటు ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వారికి వేదాశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. తొలుత సాక్షి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైలం ఆలయం రాజగోపురం వద్ద లోకేష్, బ్రాహ్మణిలకు అర్చకులు, ఏఈవో హరిదాస్, అధికారులు స్వాగతం పలికారు. లోకేష్ దంపతులు ధ్వజస్తంభానికి నమస్కరించి భ్రమరాంబా అమ్మవారిని దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకేష్ దంపతులు వేద పండితుల వేద ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అధికారులు లోకేష్ దంపతులకు అమ్మవారి ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. శ్రీశైలం పర్యటనలో భాగంగా ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి సున్నిపెంట హెలిప్యాడ్‌కు లోకేష్ దంపతులు చేరుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, ఇతర నేతలు ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గంలో సాక్షిగణపతి ఆలయానికి యువనేత చేరుకున్నారు. సాక్షి గణపతి ఆలయాన్ని దర్శించిన లోకేష్... కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్

## అంగీకరించిన ఉభయ తెలుగు రాష్ట్రాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్‌కు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి. హైదరాబాద్‌లో కృష్ణా రివర్ బోర్డు సమావేశం గురువారం జరిగింది. అనంతరం మీడియాతో ఏపీఈఎన్‌సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ కోసం ఇరు రాష్ట్రాల నుంచి స్టాఫ్ కేటాయింపు ఉంటుంది. వాటర్ కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం. ప్రాజెక్టుల ఆపరేషనల్ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారన్నారు. ఏప్రిల్ ఐదు టీఎంసీలు ఏపీకి ముందుగానే ఉన్నాయి. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారాయణరెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ, ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయి. మా డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశాం. ఇంకా అక్కడ నుంచి నిర్ణయం రాలేదు' అని ఆయన పేర్కొన్నారు. 'నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుంది. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుంది. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 హౌ÷–లటెట్స్ బోర్డు పరిధిలోకి వెళ్తాయి. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదు ఆపరేషనల్, నీటి విడుదల బోర్డు చూసుకుంటుంది. సీఆర్‌పీఎఫ్ సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయి. నిర్వహణ కోసం స్టాఫ్ కేటాయింపు 40: 45 కావాలని అడుగుతున్నారు' అని మురళీధర్ వివరించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు కేబీఆర్ఎంబీకి అప్పగిస్తూ ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చినట్లు తెలిపారు. పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుందని, ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుందన్నారు. కేఈఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలోకి వెళ్తాయన్నారు. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదని.. ఆపరేషనల్, నీటి విడుదల బోర్డు చూసుకుంటుందన్నారు. సీఆర్‌పీఎఫ్ సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయన్నారు. నిర్వహణ కోసం సిబ్బందిని కేటాయింపు 40: 45 కావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# నెల్లూరు నిజం గెలవాలిలో భువనేశ్వరి

- సుధాకర్ కుటుంబానికి 3 లక్షల చెక్కు అందచేత

**నెల్లూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కొమ్మి గ్రామంలో టీడీపీ కార్యకర్త తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో సుధాకర్ గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో సుధాకర్ భార్య వెంగమ్మ, కుటుంబసభ్యులను భువనేశ్వరి ఓదార్చి.. రూ.3 లక్షల చెక్కును అందజేశారు. సుధాకర్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమైన భువనేశ్వరి.. వారితో మాట్లాడుతూ.. 'మనల్ని ఎంతగా ఇబ్బంది పెట్టారో మీ అందరికీ తెలుసు. చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారు. పేదలందరికీ ప్రతీఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ రూ.15 వేలు చొప్పున ఇస్తారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. దయచేసి ఏదీ దుర్వినియోగం చేయొద్దు' అని భువనేశ్వరి కోరారు.

# ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ



**ఏఎస్ పేట, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఏఎస్ పేట మండలం జమ్మవరం వైఎస్సార్సీపీ నాయకులు ముప్పూరి వెంకటరమణయ్య తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబసభ్యులను గురువారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మర్రిపాడు మండలం డీసీపల్లి వైఎస్సార్సీపీ నాయకులు మునగచర్ల వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే మేకపాటి పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ నాయకులు



**ప్రత్తిపాడు, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

ప్రత్తిపాడు మండలం ప్రముఖ న్యాయవాది యునైటెడ్ మానవ హక్కుల సంరక్షణ కౌన్సిల్ జాతీయ లీగల్ కన్వీనర్ పిల్లి బలరాముడు కార్యాలయంలో మీడియా సమావేశంని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు అనంతారపు రాజు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు రానున్న రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్ల సాధనకు జిల్లా నుండి యువతరం అధిక సంఖ్యలో ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే రాజు, రమణ మాట్లాడుతూ రేపు రాబోయే కాలంలో ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాలు అన్ని కలిపి మా నాయకుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కన్వీనర్ ముప్పుడు శ్యామ్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరసాడ హరిబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోర్త తాతారావు . మానవ హక్కుల సంఘం జాతీయ లీగల్ అడ్వైజర్ న్యాయవాది పిల్లి. బలరాముడు, మానస స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రిపోర్టర్ చిన్నబాబు, ఎం ఎస్ ఎఫ్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెదపూడి.యేసుబాబు, ఎమ్మార్పీ ఎస్ జిల్లా కార్యదర్శి ఆరుగుల పండు, ఎమ్మార్పీఎస్ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆరుగుల సత్తిబాబు, ఎమ్మార్పీ ఎస్ కిర్లంపూడి మండల అధ్యక్షులు పల్లపాటి వివేక్,జిల్లా అధ్యక్షురాలు ఇందన చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్లో ఉన్న పేదవాళ్ల సొంతింటి కల నెరవేర్చుతా

- కర్నూలు టీడీపీ ఇన్‌చార్జ్ టి.జి భరత్

**కర్నూలు, ఫిబ్రవరి 1(శ్రీచక్ర):**

కర్నూల్లో పేదవాళ్ల సొంతింటి కల తాను నెరవేర్చుతానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని కె.సి కెనాల్ వద్ద ఇందిరమ్మ, టిడ్కో, జగనన్న కాలనీ లబ్దిదారులు, సొంత ఇంటి స్థలం లేని వారికి స్థలాలు కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ టిడిపి ప్రభుత్వ హయాంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో 19 వేల టిడ్కో ఇళ్లు 90 శాతం పూర్తి చేశామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన ఈ ప్రభుత్వం ఇళ్లను లబ్దిదారులకు అందజేయలేదన్నారు. ఇళ్లు నిర్మించిన ఘనత టిడిపికి దక్కుతుందన్న కారణంతోనే ఈ గృహాలను పట్టించుకోకుండా వదిలేసిందన్నారు. కరోనా సమయంలో టిడ్కో ఇళ్లు వేలాది మందికి ఉపయోగపడాయని ఆయన గుర్తుచేశారు. టిడిపి, జనసేన ప్రభుత్వం వచ్చేది ఖాయమన్నారు. కర్నూల్లో తనను గెలిపిస్తే ఆ తర్వాత ఈ ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులతో కలిసి చర్చించి లబ్దిదారులకు న్యాయం చేస్తామన్నారు. ఇక ప్రజలకు ఎలాంటి మేలు చేయని నాయకులు ఎన్నికల సమయంలో కులం పేరు చెప్పి ఓట్లు అడిగేందుకు వస్తారని.. అలాంటి వారిని ప్రజలు నమ్మకూడదని ఆయన సూచించారు. కులం, మతం అనే తేడా లేకుండా తాను అందరినీ ఒకేలా చూస్తానని తెలిపారు. అర్హులకు ఇళ్లు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ పథకాలు తాను అందజేస్తానని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పెరిగిపోయిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. టిడిపి వస్తే ధరలన్నీ ఒక నియంత్రణలో ఉంటాయని భరోసా ఇచ్చారు. గత పదేళ్లుగా తాము అధికారంలో లేకపోయినా తమ టిజివి సంస్థల తరుపున సేవా కార్యక్రమాలు మాత్రం కొనసాగిస్తూనే ఉన్నామన్నారు. అధికారంలో ఉంటే మరింత సేవ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాను గెలిస్తే డిగ్రీలు, పీజీలు చదువుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభించేలా పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు తాను మేలు చేయకపోతే 2029లో తనకు ఓటు వేయొద్దని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత జగన్నాధం, 17వ వార్డు కార్పోరేటర్ పద్మలతా రెడ్డి, టిడిపి నేతలు బాబ్జీ, వినోద్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



## కౌతాళం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కౌతాళం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఓమ్ని హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా డాక్టర్ హిందూ ప్రకాష్ రెడ్డి ప్రముఖ గుండె వైద్య నిపుణులు, అఖిల రానా,చర్మ చికిత్స వైద్య నిపుణులు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య సంయుక్తంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు, మామూలు చదివినటువంటి వాళ్ళు కూడా డాక్టర్ గా చలమనీ అవుతూ, అన్ని జబ్బులకు ట్రీట్మెంట్ చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా ఏర్పడుతుంది .కావున పెద్ద జబ్బులు వునటువంటి వాళ్ళు స్పెషలిస్ట్ దగ్గర చూపించుకోవడం మంచిదని అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలు కాకుండా ప్రజల ఆరోగ్యం కోసం పార్టీ కృషి చేస్తుందని, మనిషికి ఆరోగ్యం మహాభాగ్యం అన్నారు .పేద ప్రజలు తినడానికి సరైనటువంటి తిండి లేని సమయంలో పెద్ద జబ్బులు వస్తే ఆర్థిక స్తోమత లేనటువంటి వారికి ,ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు చాలా ఉపయోగపడతాయని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు 112 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం అయినది. గుండె వ్యాధి గ్రస్తులు 18 మంది హాజరై చూపించుకోవడం అయినది. ఈసీజీ, బీపీ, షుగర్ ,పరీక్షలు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు కరిముల్లా, అంజలి, బేబీ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దకడబూరులో ఎమ్మెల్యే పర్యటన



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో సచివాలయం - 2 పరిధిలోని ఎస్సీ కాలనీలో నేడు అనగా శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగనున్నట్లు ఎంపీడీఓ ప్రభాకర్ గురువారం తెలిపారు. ఉదయం 7 గంటలకు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తారన్నారు. ముఖ్య అతిథిగా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరై ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు, వాటి లబ్ధి గురించి ఆరా తీస్తారని తెలిపారు. కావున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## చెడిపోయిన చేతిపంపులకు మరమ్మతులు



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చెడిపోయిన చేతిపంపులకు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మెకానిక్ పౌలయ్య మరమ్మతులు చేశారు. గ్రామంలోని 6వ వార్డు, 1వ వార్డులలో గత కొన్ని రోజులుగా చేతి పంపులు చెడిపోవడంతో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామ సర్పంచ్ రామాంజనేయులు చొరవ తీసుకొని కాలనీవాసుల సహకారంతో చెడిపోయిన బోర్ ను బయటకు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మత్తులు చేశారు. దీంతో చేతి పంపులలో నీళ్లు రావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.



## శ్రీ మడివాల మాచయ్యస్వామి జయంతి వేడుకలు



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

రజకుల కుల దైవం శ్రీ మడివాల మాచయ్యస్వామి జయంతి వేడుకలు పెద్దకడబూరు గ్రామంలోని శ్రీ రామ లింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు నారాయణ, పెద్ద హనుమంతు, సూగురు హనుమంతు, టైలర్ లక్ష్మన్న, సెంట్రింగ్ లక్ష్మన్న, తిక్కోడు, మధు శ్రీ మడివాల మాచయ్యస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మడివాల మాచయ్యస్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సాంకేతిక విభాగంలో డాక్టరేట్ పొందిన అంబవరం ప్రతాప్ రెడ్డికి అభినందనలు

- డా. కొప్పుల విజయ్ కుమార్



**కడప సిటీ, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ,బద్వేల్ మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన అంబవరం శివారెడ్డి, అంబవరం సుబ్బ లక్షుమ్మ ల కుమారుడు అంబవరం ప్రతాప్ రెడ్డికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో పీ హెచ్ డి పట్టా పొందడం అభినంద నీయం అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబ వరం ప్రతాప్ రెడ్డి చిన్న వయస్సులోనే 14 డిగ్రీలు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. ఇలా అన్ని రంగాలలో జ్ఞానాన్ని పొందడం అనేది అంతా సుల భంగా ఎవరికీ సాధ్యం కానీ విషయం. ప్రతాప్ రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి 14 యూనివర్సిటీల నుండి 14 డిగ్రీలు పొంది ఎంతోమందికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని అన్నారు. నేటి యువత ప్రతాప్ రెడ్డి లాగా ఉన్నత చదువులు చదివి, విజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలా పంచాలన్నారు. న్యాయ శాస్త్రం, మానసిక నైపుణ్య విభాగం, జర్నలిజం, ఇంజనీరింగ్ విభాగం లాంటి ఎన్నో ప్రముఖ విభాగల్లో ఆయన అనేక డిగ్రీలు పొంది సమయ స్ఫూర్తి తో ముందుకు వెళుతున్నందుకు అభినందనలు తెలియచేశారు. ప్రతాప్ రెడ్డి లాంటి యువత నేడు సమాజానికి ఎంతో అవసరం అని విజయ్ కుమార్ అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని, ఎన్నో ఉన్నత చదువులు చదువుకొని ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలవడం చాలా గొప్ప విషయం అన్నారు.

## విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**



విశ్వకర్మ పథకం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలని బిజేపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని సామాన్య ప్రజానీకం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం గురించి అవగాహన కార్యక్రమం గురువారం స్థానిక ప్రొద్దుటూరు అసెంబ్లీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న సుమారు 400 మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానికంగా ఎవరి ప్రమేయం లేకుండా ప్రజలే నేరుగా ఆన్లైన్ ద్వారా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎవరైనా తమ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగులు కానీ, ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులు కానీ, వాలంటీర్లు కానీ ప్రలోభ పెడితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. దరఖాస్తు పరిశీలనల అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా శిక్షణ ఇస్తారని, శిక్షణలో కూడా వారికి కొంత మొత్తం డబ్బులు ఇస్తారని, అనంతరం వారు ఎంచుకున్న రంగాన్ని బట్టి బ్యాంకు నుంచి రుణ సదుపాయం ఉంటుందని, అందులో కొంత సబ్సిడీ పోను మిగిలిన మొత్తానికి ఐదు పర్సెంట్ వడ్డీతో రుణం తిరిగి చెల్లించాలని వివరించారు. ఈ పథకం కింద ఉన్న సుమారు 18 చేతివృత్తులు గురించి వివరించారు. ఏ పని చేయాలో తెలీక అప్పులు చేసుకుని గల్ఫ్ లాంటి దేశాలకు వెళ్లి అక్కడ నానా కష్టాలు పడి ఇబ్బందులు పడే బదులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రజలందరూ ఉపయోగించుకొని స్వయం సమృద్ధి సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజుపాలెం మండల అధ్యక్షులు నరసింహులు, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, పార్టీ నాయకులు శరత్ బాబు, నాగమల్ల నాగరాజు, రెడ్డయ్య ,రమణ, వద్ది సుబ్బయ్య, రామచంద్రుడు, నాగభూషణం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.


## టిజి భరత్ సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలో చేరిన యువకులు



**కర్నూలు, ఫిబ్రవరి 1(శ్రీచక్ర) :**

బంగారుపేట నివాసులకు బంగారు భవిష్యత్తు అందించే బాధ్యత తాను తీసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని 13వ వార్డు బంగారుపేటకు చెందిన వైసీపీ నాయకుడు అంజి తన అనుచరులతో కలిసి టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత ఆర్షద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ఏం జరిగిందో యువకులు తెలుసుకుంటున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు, పన్నులు పెరిగి ప్రజలపై భారం పెరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. ఇక కె.సి కెనాల్‌పై ఉన్న బంగారుపేట వాసుల ఇళ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం దారుణమన్నారు. తాను గెలిచిన తర్వాత బంగారుపేట ప్రజలకు న్యాయం చేస్తానని భరత్ హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, జోగి, మేఘ, ప్రసాద్, రవింధర్, రాంబాబు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నేతలు సురేష్, శ్రీనివాసరెడ్డి, విఠల్ శెట్టి, జేమ్స్, బూత్ ఇంచార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి 100 కుటుంబాలు ఆహ్వానించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి1 (శ్రీచక్ర) :**

జగన్ సంక్షేమ పాలన చూసి వైసీపీ కీ రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గంలోని కొత్తపల్లి పంచాయతీ అమృత నగర్ 8వ వీధిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు వైసీపీ లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ కి ఆదరణ రెట్టింపు అయిందని రానున్నది వైసీపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదుపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేష రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు మోష, లక్ష్మీనారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# తన అన్న రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆర్జించిన సొమ్ముతోనే సహాయ కార్యక్రమాలు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

తన అన్న కష్టార్జితంతోనే తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తాను ఇటీవల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ భవన నిర్మాణానికి, భవన నిర్మాణ కార్మికుల యూనియన్ భవన నిర్మాణానికి, సగర, నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి సహాయం చేస్తే అది తాను అవినీతి, అక్రమాల నుండి, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించి సంపాదించానని టిడిపి నాయకులు మాట్లాడటం అవివేకమన్నారు. కేవలం తన అన్న రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి సంపాదించిన డబ్బు నుంచే తాను సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు. తాను ప్రజలను మోసం చేసి వుంటే రానున్న ఎన్నికలలో తనకు ఓటేయరాదని ప్రజలకు పిలుపునిచ్చారు. 25 సంవత్సరాలు ఎమ్మెల్యే గా వున్న వరదరాజులరెడ్డి ఏ విధంగా ఇన్ని ఆస్థులు సంపాదించారో తెలపాలన్నారు. టికెట్ కోసం టిడిపి నాయకులు తన పై దుర్భాషలాడటం సరికాదన్నారు. రానున్న ఎన్నికలలో తాను 40,000 మెజారిటీతో గెలుస్తానని స్పష్టం చేశారు.



# మీడియాను అనుమతించని విషయాన్ని ఖండించాలి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

మీడియా వారిపై అనవసర నిబంధనలు విధించడం సరికాదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి 31న ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి మీడియా ను అనుమతించక పోవడం దారుణమన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి సమాచారాన్ని చేరవేసే పాత్రికేయులను ప్రవేశించరాదని తెలపడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏనాడు మీడియా తో మాట్లాడరని, అదేవిధంగా ఎమ్మెల్యే లు అనుసరిస్తున్నారన్నారు. బిసి మహిళను మున్సిపల్ ఛైర్మన్ గా నియమించి అధికారం మొత్తం ఎమ్మెల్యే రాచమల్లు, వైస్ ఛైర్మన్ బంగారు ముని రెడ్డి చేతులలో వుంచుకున్నారని, బిసి కి చెందిన ఎమ్మెల్సీ కి కూడా ప్రొద్దుటూరు లో స్వేచ్ఛ లేదన్నారు. ప్రొద్దుటూరు లో కౌన్సిల్ సమావేశానికి మీడియా ను అనుమతించని విషయాన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, అమీర్ బాషా, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం



**పొద్దుటూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ, కొత్తపల్లి గ్రామం నందు ముస్లిం మైనారిటీలకు కేటాయించిన స్మశాన వాటికకు దాదాపు 12 లక్షల రూపాయల వ్యయంతో, నలుదిక్కుల నూతన ప్రహరీ గోడ నిర్మించగా గురువారం ఉదయం సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్మశాన వాటిక ప్రహరీ పనులు పూర్తయి రంగులు దిద్దుకొన్న స్మశాన వాటిక ను ముస్లిం మైనారిటీ పెద్దల సమక్షంలో పర్యవేక్షించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలోని మదర్సాను సందర్శించి అక్కడి మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం మైనారిటీ పెద్దలు కొనిరెడ్డికి శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానించారు కార్యక్రమంలో 13వ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కొత్తపల్లి గ్రామ ప్రజలు, మైనారిటీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జగన్ చిత్రపటానికి పాలాభిషేకం..**

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ కార్యాలయం నందు, గురువారం ఉదయం సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి నేతృత్వంలో డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జగన్ నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తమ కుటుంబ ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పునాదిగా నిలిచిందంటూ, రుణాలు, వడ్డీల మాఫీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మహిళలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి మాట్లాడుతూ, దాదాపు మూడుకోట్ల ఆరు లక్షల రూపాయల ఆసరా నిధులు ఈ విడత డ్వాక్రా మహిళల ఖాతాలో జమ చేయడం జరిగినదని ఆయన తెలిపారు. మొత్తం 554 సంఘాలకు గాను ప్రస్తుతానికి 405 సంఘాలకు నాలుగవ విడత ఆసరా డబ్బులు చెల్లింపు జరిగినదని, మిగులు సంఘాలకు త్వరలో చెల్లింపులు రానున్నట్లు తెలిపారు. గడచిన ఐదు సంవత్సరాల వ్యవధిలో తమ పంచాయితీ పరిధిలోని డ్వాక్రా సంఘాలకు దాదాపు 12 కోట్ల 26 లక్షల రూపాయల మేర చెల్లింపులు చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ వద్ద టీడీపీ, జనసేన నాయకుల ధర్నా

- నిస్సహాయ స్థితిలో రెవెన్యూ, పోలీస్ శాఖ



**నాగలాపురం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని నాగలాపురం మండలం సుబ్బానాయుడకండ్రిగ ఇసుక రీచ్ వద్ద ఆందోళన చేపట్టారు.టిడిపి పార్టీ, జనసేన పార్టీ నాయకులు కలిసి అరుణానది నుండి ఇసుక తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు.ఇసుకను పూర్తిగా ట్రాక్టర్ నుంచి క్రిందకు దించి,వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయాలని పట్టుబట్టారు.రెండు హిటాచీలు రెండు టిప్పర్లు 17 ట్రాక్టర్లను నిర్బంధించి నాయకులు ధర్నా కు దిగారు. నిస్సహాయ స్థితిలో పోలీసులు రెవెన్యూ అధికారులు ఉండటంతో ఆందోళన కు దిగారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు రైతుకు శ్రేష్టం



**బాలాయపల్లి, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఉద్యాన పంటలు రైతుకు ఎంతో లాభదాయ కమ ని కె.వి.కె. అధిపతి డా. బి. గోవింద రాజులు పేర్కొన్నారు.గురువారం మండలంలోని మున్నూ రు గ్రామంలో రైతు సదస్సు,ఉద్యాన ప్రదర్శన కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం, వెంకటగిరి వారు గ్రామీణ ఉద్యాన అవగాహన అనుభవ కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటలు రైతులకు పెట్టుబడి తక్కువ లాభం ఎక్కవన్నారు.అనంతరం ఉద్యాన కళాశాల, అనంతరజుపేట అసోసియేట్ డీన్ డా. కె. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల నమూనాలు గురించి అడిగి తెలుసుకొని, దత్తత రైతులకు ఉద్యాన విద్యార్థులు అందించిన సాంకేతికతను అభినందించారు. ఉద్యాన విద్యా ర్థులు రైతులతో పనిచేసిన విధానాన్ని అభినం దించారు.ఈ కారయక్రమాన్ని కె.వి.కె. ఉద్యాన శాస్త్ర వేత్త డా. డి. తిరుపాల్ నిర్వహించారు. ఈ సదస్సులో ఉద్యాన కళాశాల, అనంతరాజుపేట ప్రఫెసర్ డా. రామయ్య, సహాయ అధ్యాపకుడు డా. విరేష్ మరియు కె.వి.కె. శాస్త్రవేత్తలు డా. బి. విజయ శ్రీ, డా.పి. నాగార్జున రెడ్డి, ఐ. రాజీవన మరియు బాలాయపల్లి ఉద్యాన అధికారి ఆనంద రెడ్డి లు, పల్లిపడు, మన్నురు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి మండల యువత అధ్యక్షులుగా పెద్దిరెడ్డి వంశీ కృష్ణారెడ్డి



**సత్యవేడు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల యువత అధ్యక్షులుగా పెద్దిరెడ్డి వంశీకృష్ణారెడ్డి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర హైకమాండ్ ఈ మేరకు నియామకం చేసినట్టు స్థానిక ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.సత్యవేడు పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి వంశికృష్ణారెడ్డి గత ఎనిమిదేళ్లుగా వైఎస్ఆర్సిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు.దీంతోపాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అహర్నిశలు శ్రమించారు. దీన్ని గుర్తించిన పార్టీ హైకమాండ్ వైఎస్ఆర్సిపి మండల యువత అధ్యక్షులుగా పెద్దిరెడ్డి వంశీ కృష్ణారెడ్డిని నియమించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో మండల యువత కార్యవర్గాన్ని ప్రకటించనున్నారు.పెద్దిరెడ్డి వంశీకృష్ణ రెడ్డి నియామకం పట్ల పలువురు వైకాపా నేతలు హర్షం వ్యక్తం చేశారు.తనకు మండల యువత అధ్యక్షులుగా పదవి వరించడంలో సహకరించిన ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల యువత అధ్యక్షులు పెద్దిరెడ్డి వంశీకృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఇప్పటికే నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా కొనసాగుతున్న పెద్దిరెడ్డి వంశీకృష్ణారెడ్డికి మండల యూత్ అధ్యక్షులుగా పదవి వరించడం పట్ల వైఎస్ఆర్సిపి నేతల్లో ఆనందం వ్యక్తమవుతున్నాయి.

# స్త్రీ శిశుమరణాలు తగ్గించాలి : డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు



**వరదయ్యపాలెం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

రక్తహీనతతో,పిల్లలు,గర్భవతులు, బాలింతల మరణాలను తగ్గించడమే లక్ష్యంగా,ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని జిల్లా టాస్క్ ఫోర్స్,డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం వరదయ్యపాలెం మండలం లోని కారిపాకం సచివాలయం పరిధిలో రక్త హీనత ఉన్న స్కూల్ పిల్లలను, గర్భవతులను,గుర్తించి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.అందుకు అవసరమైన మందు బిళ్ళలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారి నాగేంద్రకుమార్,నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం అధికారి పి ప్రకాష్, డిపిహెచ్ఎన్ బేబీరాణి,మరియు వరదయ్యపాలెం వైద్యాధికారి ఎన్ ఉదయ్ కుమార్,సిహెచ్ఓ మధు సూదన్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణవేణి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సీఎం లక్ష్యం

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**





**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ పరిధిలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలను చెప్పింది చెప్పినట్లుగా చేస్తుండటం సంతోషించదగ్గ విషయమన్నారు. సక్రమంగా రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు మేలు చేకూర్చిన జగన్ ఎన్నికల హామీలను వందకు వందశాతం అమలు చేస్తున్నారని, గత పాలకుల్లా సాకులు చెప్పకుండా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ విడతలవారీగా చేసుకుంటూ వస్తున్నారని, వైయస్సార్ ఆసరా పేరిట ఇప్పటికే మూడు దఫాలో మెజారిటీ రుణ బంధాన్ని తొలగించిన సీఎం ఇప్పటికే చివరి విడత నిధులు జమ చేసి పూర్తిగా రుణ విముక్తులను చేస్తున్నారని ఈ విషయం డ్వాక్రా మహిళలకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. గతంలో బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు తిరిగి మరిన్ని బూటకపు హామీలతో, పొత్తులతో ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు నిజా నిజాలు గమనించాలని, ధర్మం వైపు, న్యాయం వైపు ప్రజలు నిలవాలని, జనరంజకమైన పాలన అందించిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలోనే సోములవారిపల్లె పంచాయతీ అభివృద్ధి పథంలో పయనించిందని, ఎమ్మెల్యే రాచమల్లు ను హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సానబోయిన ప్రశాంతి శేఖర్, వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ నగదు పట్టివేత

- 5,12,91,180 నగదు స్వాధీనం
- ఆరుగురు ముద్దాయిలు అరెస్ట్



**గూడూరు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

ఎలక్షన్ కోడ్ సమీపిస్తున్న తరుణంలోలో భాగంగా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో గూడూరు రూరల్ సీఐ గూడూరు వన్ టౌన్ సి గూడూరు రూరల్ ఎస్సై మరియు చిలుకూరు ఎస్సైలు సిబ్బందితో కలిసి గురువారం వాహనాలను తనిఖీలు చేపట్టారు. నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైనఏర్పాట్లు చేస్తున్నారు. గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా చెక్పోస్టులు పెట్టివిస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లోపోలీసులు భారీగా నగదు పట్టుకున్నారు. ఐదు కోట్ల 12 లక్షల 91 వేల 180 రూపాయలను భారీ నగదును పోలీసులు సీజ్ చేశారు. ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. గురువారం గూడూరు పట్టణంలోని గూడూరు సర్కిల్ కార్యాలయంలో గురువారం గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలు పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గూడూరు రూరల్ సీఐ ఎస్సై వారి సిబ్బందితో కలిసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మూడు కోట్ల 67 లక్షల 41 వేల 180 రూపాయలను నగదును స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గూడూరు రూరల్ పరిధిలోని చిలకలూరి బైపాస్ రోడ్ జంక్షన్ వరద గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ ఇబ్బందితో కలిసి 95 లక్షల 80 వేల రూపాయలను నగదును స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గూడూరు వన్ టౌన్ పరిధిలో ముబారక్ బిర్యాని షాప్ వద్ద బిఎస్సార్ లాడ్జి ఎదురుగా గూడూరు వన్ టౌన్ సీఐ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి 50,00,000, నగదును స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు గుర్తుతెలియని వ్యక్తులు నగదును తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి అటుగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. ఆ సంచుల్లో ఐదు కోట్ల 12 లక్షల 91 వేల 150 రూపాయలను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి ఆ నగదును సీజ్ చేసేమని తెలిపారు . సందర్భంగా ఆయన గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి , గూడూరు వన్ టౌన్ సిఐ పాపారావు , రూరల్ ఎస్సై మనోజ్ కుమార్, చిలుకూరు ఎస్సై అంజిరెడ్డి సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# భారత్ అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్

- కేంద్ర బడ్జెట్‌పై అచ్చన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

2047 నాటికి అభివృద్ధి భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్‌పై అచ్చెన్న మాట్లాడుతూ... మౌళిక రంగానికి, స్కిల్ ఇండియాకు కేంద్ర తోడ్పాటును స్వాగతిస్తున్నామన్నారు. విభజనచట్టం హామీల అమలుకు నిధులు సాధించడంలో జగన్ మరోమారు విఫలమయ్యారని విమర్శించారు. వైసీపీకి 31 మంది ఎంపీలు ఉన్నా ఉపయోగం శూన్యమన్నారు. స్వాంత్రంత్యం÷–ర సాధించి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేలా కేంద్ర బ్జడెట్ ఉందని చెప్పుకొచ్చారు. బ్జడెట్ నిర్ణయాలు ఆ లక్ష్యసాధన దిశగా ఉన్నాయన్నారను. మౌళిక రంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# జగన్‌కు రోజులు దగ్గరపడ్డాయి

- వ్యవస్థలను సర్వనాశనం చేసిన ఘనుడు
- బిజెపి నేత విష్ణుకుమార రాజు విమర్శలు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**


ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దగ్గరపడిందని... ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు సీఎంకు లేదని, రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం విశాఖలో పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల కార్యాలయాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి, విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వైసీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేస్తే మెడకు ఉరితాడు బిగించుకున్నట్లేనని అన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని.. మద్యపాన నిషేధం చేసి ఎన్నికలకు వెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని విష్ణుకుమార్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ భీమిలిలో 40 వేల మంది పట్టే స్థలంలో 'సిద్ధం' సభ నిర్వహించి నాలుగు లక్షల మంది వచ్చారని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా పోరు కార్యక్రమంలో జగన్ చేసిన దుర్మార్గాలను ఎండగడతామన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ.. 25 లోక్ సభ నియోజకవర్గాలలో బీజేపీ ఎన్నికల నిర్వహణ కార్యాలయాలను ప్రారంభించామన్నారు. రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడానికి బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని సీతారామాంజనేయ చౌదరి పేర్కొన్నారు.

# బావిలో పడ్డ కారు: ఇద్దరు మృతి

**కడప, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

వైఎస్సార్ జిల్లా లింగాల మండలం ఇప్పట్ల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. అనంతపురం నుంచి పులివెందులకు కారులో వెళుతుండగా రోడ్డు పక్కన ఉన్న బావిలో కారు బోల్తా పడింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మూడు గంటల పాటు క్రేన్ సహాయంతో కారును బయటకు తీశారు. మృతుల్లో ఒకరు మహారాష్ట్ర వాసి ప్రకాశ్ ఠాగూర్, ఢిల్లీకి చెందిన సునీల్ కేల్‌వానిగా పోలీసులు గుర్తించారు. మృతులు అరటిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు విక్రయించేవారని తెలిపారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు లింగాల పోలీసులు తెలిపారు.

# సేవచేసేందుకు భాగ్యం కల్పించండి : నేదురుమల్లి





**బాలాయపల్లి, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

నేదురుమల్లి రాజ్యలక్ష్మి, జనార్ధనరెడ్డి తనయుడిని మీ బిడ్డగా ముందుకు వస్తున్నా సేవచేసేందుకు భాగ్యం కల్పించండి మీకుసేవచేస్తామని ఆంధ్రప్ర దేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరు పతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వెంకట గిరి నియోజకవర్గం కన్వీనర్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండ ల కేంద్రంలో ఉన్న సచివాలయం ప్రాంగణంలో మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి. కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు ఆసరా పథకం ద్వారా అందించే చెక్కు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగానే సుమారు78.98 లక్ష స్వయం సహాయక సంఘా లోని సుమారు 78.94 లక్షల మంది అక్క చెల్లెమ్మ ల ఖాతాలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా జమవుతుందన్నారు.

**ఆర్థిక సాయం జగన్‌కే తగును..**

పేదలు ఆర్థికంగా వెనక పడుతున్నారని ఆలో చించి వెంటనే ఆర్థిక సాయం ప్రతి కుటుంబానికి అందించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొన్నిసార్లు. నేను ఏడాది పాటు 76 వేలు కుటుం బాలు గడపలను సందర్శించామన్నారు. ప్రతికు టుంబంకు సంక్షేమ పథకాలు అందడంపై ప్రజలు అర్థం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

**ఆనం వల్ల అభివృద్ధి కుంటుపడింది..**

ఆనం రామనారాయణ రెడ్డి వల్లనే వెంకటగిరి నియోజవర్గం అభివృద్ధి కుంటుపడిందని అందు వలన అతనిని తొలగించి నన్ను సమన్వయకర్తగా నియమించారన్నారు.జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు కడప గడప తిరిగి మీ సమస్యలు తెలుసు కుని వాటిని పరిష్కారం చేసిన్నాను, నావల్ల పరిష్కారం కానీ వాటిని పై స్థాయి తీసుకుని వెళ్ళి పరిష్కారం చేసిన నని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు రాధ, రాయి.దేవి చౌదరి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లంటి. రాంబాబు నాయుడు, గుర్రం రామ్మూర్తి యాదవ్, వైస్ ఎంపీపీ వాన పార్వతి, నిడిగల్లు సర్పంచి గాయత్రి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనతోనే రాష్ట్ర అభివృద్ధి

- రాబోయేది ప్రజా ప్రభుత్వమే
- తీగల చంద్రశేఖర్

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) :**

జనసేన పార్టీ అదినేత పవన్కళ్యాణ్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు అన్నారు. పట్టణంలోని నర్సయ్యగుంట, సనత్ నగర్ ప్రాంతాలలో గురువారం జనంలోకి జనసేన భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులతో పాటు విద్యుత్ , బస్ ఛార్జీలు విపరీతంగా పెంచారని దీంతో సామాన్యులు బతకలేకపోతున్నరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని పూర్తిగా మరిచి ప్రజల ప్రాణాలతో ఈ ప్రభుత్వం ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అద్యక్షులు పెద్దిసెట్టి ఇంద్రవర్ధన్, నాయకులు ఉప్పు సాయి



కిరణ్, శివ కుమార్, సనత్, వెంకటేశ్వర్లు, హర్ష పెంచలయ్య, వసంత్, రహమాన్, సబ్బు, ఓంకార్, షారు, క్రాంతి, సుమంత్,నాని, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు గోంగూర పులావ్..

**ఎంతో టేస్టీగా ఉంటుంది..!**

గుంటూరు గోంగూర పులావ్.. గోంగూరతో చేసే ఈ పులావ్ చాలా రుచిగా ఉంటుంది. ఒక్కసారి దీనిని రుచి చూస్తే మళ్లీ మళ్లీ ఇదే కావాలంటారు. ఈ పులావ్ ను తయారు చేయడం చాలా సులభం. తరుచూ చికెన్, మటన్ పులావ్ లే కాకుండా ఇలా గోంగూరతో కూడా రుచికరమైన పులావ్ ను తయారు చేసి తీసుకోవచ్చు. వీకెండ్స్ లో, స్పెషల్ డేస్ లో ఇలా గోంగూరతో కమ్మటి పులావ్ ను తయారు చేసి తీసుకోవచ్చు. దీనిని తయారు చేయడం చాలా తేలిక. చాలా సులభంగా చాలా తక్కువ సమయంలో ఈ పులావ్ ను తయారు చేసుకోవచ్చు. వంటరాని వారు, మొదటిసారి చేసే వారు కూడా ఈ పులావ్ ను తయారు చేసుకోవచ్చు. తిన్నా కొద్ది తినాలనిపించేంత రుచిగా ఉండే ఈ గోంగూర పులావ్ ను ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**తయారీకి కావల్సిన పదార్థాలు..**

నూనె – అర కప్పు, సన్నగా పొడవుగా తరిగిన పెద్ద ఉల్లిపాయలు – 2, బిర్యానీ ఆకులు – 2, అనాస పువ్వులు – 2, దాల్చిన చెక్క –ఒక ఇంచు ముక్క, లవంగాలు – 2, యాలకులు – 5, మరాఠీ మొగ్గ – 1, స్టోన్ ఫ్లవర్ – కొద్దిగా, జీడిపప్పు– 10 నుండి 15, సాజీరా– ఒక టీ స్పూన్, తరిగిన పచ్చిమిర్చి –4, కరివేపాకు – 2 రెమ్మలు, పసుపు –అర టీ స్పూన్, అల్లం వెల్లుల్లి పేస్ట్ – ఒక టీ స్పూన్, తరిగిన టమాటాలు –3, ఎర్ర గోంగూర – 75 గ్రా., నీళ్లు – 2 కప్పుల కంటే కొద్దిగా తక్కువ, ఉప్పు – తగినంత, గంట పాటు నానబెట్టిన బియ్యం– ఒక కప్పు, తరిగిన కొత్తిమీర – అర కప్పు, తరిగిన పుదీనా – కొద్దిగా.

**తయారీ విధానం..**

ముందుగా కళాయిలో నూనె వేసి వేడి చేయాలి. తరువాత ఉల్లిపాయ ముక్కలు వేసి బ్రౌన్ కలర్ వచ్చే వరకు వేయించాలి. తరువాత వీటిని ప్లేట్ లోకి తీసుకుని పక్కకు ఉంచాలి. తరువాత అదే నూనెలో మసాలా దినుసులు వేసి వేయించాలి. తరువాత జీడిపప్పు, సాజీరా వేసి వేయించాలి తరువాత పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. తరుఆత పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. తరువాత టమాట ముక్కలు వేసి వేయించాలి. టమాట ముక్కలు సగానికి పైగా మగ్గిన తరువాత గోంగూర వేసి కలపాలి. తరువాతమూత పెట్టి గోంగూరను మెత్తగా మగ్గించాలి. గోంగూర మగ్గిన తరువాత నీళ్లు, ఉప్పు వేసి కలపాలి. నీళ్లు మరిగిన తరువాత బియ్యం వేసి కలపాలి. తరువాత కొత్తిమీర, పుదీనా వేసి కలపాలి. తరువాత వేయించిన బ్రౌన్ ఆనియన్స్ వేసి మూత పెట్టి 6 నిమిషాల పాటు పెద్ద మంటపై ఉడికించాలి. తరువాత మంటను చిన్నగా చేసి మరో 8 నిమిషాల పాటు ఉడికించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. తరువాత దీనిని మరో 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తరువాత సర్వ్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా ఉండే గుంటూరు గోంగూర పులావ్ తయారవుతుంది. దీనిని రైతా, మసాలా కూరలతో తింటే చాలా రుచిగా ఉంటుంది. ఈ విధంగా తయారు చేసిన గుంటూరు గోంగూర పులావ్ ను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు.

# ఈఎస్ఐ కేసులో అచ్చెన్నాయుడుపై ఛార్జీషీటు

- గవర్నర్ అనుమతి లేదంటూ ఎసిబి కోర్టు తిరస్కరణ

**అమరావతి, ఫిబ్రవరి1(శ్రీచక్ర) :**

ఈఎస్ఐ కేసులో అచ్చెన్నాయుడుపై చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునేందుకు ఏసిబి కోర్టు నిరాకరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ వేసేందుకు సీఐడీ అధికారులు వచ్చారు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం చార్జిషీట్ వేసేందుకు గవర్నర్ అనుమతి తప్పనిసరి అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. చార్జిషీట్ పరిగణలోకి తీసుకోలేమని న్యాయమూర్తి తెలిపారు. అయితే పరిగణలోకి తీసుకోవచ్చని చెప్పిన ఏసీబీ తరపు న్యాయవాదులు వాదించారు. దీనికి సంంధించిన కేసుల్లో తీర్పులు ఏమైనా ఉంటే చూపించాలని న్యాయనూర్తి ఆదేశించారు. తరవాత కేసు విచారణ ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేశారు.ఇప్పుడీ అంశం సంచలనంగా మారింది. అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ.. ఆయన స్వగ్రామం నిమ్మాడలో ఆపరేషన్ చేయించుకుని ఉన్న సమయంలో సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ఇంటి గోడలు దూకి మరీ తెల్లవారుజామున అచ్చెన్నను అరెస్టు చేశారు. ఒక్క నోటీసు ఇస్తే ఆయన వస్తారు. కానీ అదేమీ ఇవ్వకుండా అలా అరెస్టు చేశారని టీడీపీ నేతలు మండిపడ్డారు. తర్వాత ఆయనను రోడ్డు మార్గం ద్వారా ఆయనను గుంటూరు తీసుకెళ్లారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశ పెట్టారు. కోర్టు రిమాండ్ విధించడంతో కరోనా సమయంలోనూ దాదాపుగా రెండున్నర నెలల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. 2020 జూన్ 12వ తేదీన అచ్చెన్న స్వగ్రామం నిమ్మాడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ హయాంలో అచ్చెన్నాయుడు కార్మిక శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి అచ్చెన్నాయుడుతో సహా 12 మందిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మొత్తం 19 మందిపై కేసు నమోదు చేశారు. ఈ స్కాంలో రూ.151 కోట్ల మొత్తం చేతులు మారాయని ఏసీబీ అధికారులు ప్రకటించారు. ఇందులో మరో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కూడా నిందితుడిగా ఉన్నట్లు అప్పటి ఏసీబీ జేడీ రవికుమార్ తెలిపారు. కానీ ఆయనను అదుపులోకి తీసుకోలేదు. 2014 నుంచి 2019 మధ్య సాగిన ఈఎస్ఐ స్కాంలో మొత్తం రూ.151 కోట్ల మొత్తం అదనపు చెల్లింపులు జరిగినట్లు ఏసీబీ ఇప్పటికే గుర్తించింది. అయితే మొత్తం ఈఎస్ఐకి కేటాయించిన రూ.970 కోట్ల బడ్జెలో ఈ మొత్తం ఎలా చేతులు మారిందనే అంశంపై తాజాగా ఏసీబీ మరిన్ని ఆధారాలు సంపాదించిందని అధికారులు ప్రకటించారు. వీటికి మాజీ మంత్రి అచ్చెన్నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. అయితే మూడేళ్లు అయినా ఇంత వరకూ చార్జిషీటు దాఖలు చేయలేదు. ఇప్పుడు చార్జిషీటు దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. కానీ కోర్టు పరిగణనలోకి తీసుకునేందుకు అంగీకరించకపోవడం ఏసీబీ అధికారులకు ఇబ్బందికరంగా మారింది.

## విశ్వంభర కోసం చిరంజీవి కసరత్తు




చిరంజీవి తన తదుపరి సినిమా దర్శకుడు మల్లిడి వసిష్ఠతో 'విశ్వంభర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి ఒక చిన్న ప్రచార వీడియోని విడుదల చేస్తే అది ఎంత పెద్ద వైరల్ అయిందో కూడా తెలిసిన విషయమే. చిరంజీవి ఈ సినిమా కోసం కొన్ని రోజుల నుండి జిమ్ కి వెళ్లి కసరత్తులు చేస్తున్నారు. అసలు ఈ వయస్సులో చిరంజీవి ఉత్సాహం, అతను కసరత్తులు చేస్తున్న తీరు చూస్తుంటే ఒక యువ నటుడులా కనపడుతున్నారు. అతను అంత చురుకుగా చేస్తున్న ఆ కసరత్తులు వీడియో ఇప్పుడు విడుదల చేశారు, ఇది సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇప్పుడొస్తున్న యువనటులకు చిరంజీవి ఈ వయసులో కూడా చేస్తున్న ఇటువంటి కసరత్తులు స్ఫూర్తినిస్తాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు. సినిమా చేస్తున్నప్పుడు ఎంత కష్టపడాలో చిరంజీవిని ఈ వీడియోలో చూస్తే అర్థం అవుతుంది. అతనే ఎన్నోమార్లు అన్నారు, కష్టపడకకుండా చెయ్యకపోతే ఎటువంటి ఫలితం రాదు అని. మొదటి షెడ్యూల్ లో భాగంగా సుమారు రెండు వారాలపాటు ఈ 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది.


# కామాక్షి.. అందాల ఆరబోత

సినిమాల్లో ఒక విధంగా..అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు ..బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథానాయికలు ఒకలా కనపడతారు, అదే నిజ జీవితంలో సామజిక మాధ్యమంలో వాళ్ళు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే తెరమీద చూసింది వీళ్ళనేనా అనే సందేహం వస్తుంది. అంతలా ఒకదానితో ఒకటి అసలు పోలికలు వుండవు. 'మా ఊరి పొలిమేర' సినిమా రెండు పార్టులుగా వచ్చింది, మొదటిది డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో నేరుగా విడుదలైతే, రెండోది థియేటర్స్ లో విడుదలైంది. మొదటి పార్టులో ఎంతో బోల్డ్ పాత్రలో కనపడిన కామాక్షి ఆ సినిమాలో ఒక పల్లెటూరి ఆమె పాత్రలో ఒదిగిపోయింది. ఆ సినిమా ఆమెకి మంచి పేరు తీసుకువస్తే, రెండో పార్టులో కూడా ఆమె అదే పాత్రని కంటిన్యూ చేశారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, కామాక్షికి మంచి పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ ఆమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపథ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసు కోవాలని అని అంటున్న ఆమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు ఆమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి ఆమె ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.



## పెళ్ళికి ఇప్పుడే తొందర లేదంటున్న తృప్తి డిమ్రి





యానిమల్ సినిమాతో మంచి గుర్తింపుతో పాటు.. ముందుగా గుర్తొచ్చే పేరు త్రిప్తి డిమ్రి .అంతకుముందు ఓ డజన్ సినిమాలకు పైగా చేసిన ఆమెకు రాని గుర్తింపు ఈ ఒక్క చిత్రంతో రావడమేగాక ఓవర్నైట్ స్టార్ స్టేటస్ సంపాదించింది. ప్రపంచవ్యాప్తంగా మంచి ఫాలోయింగ్, గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం అ అమ్మడు పేరు వాడుకోకుండా ఏ మీడియా సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. ఏదో సందర్భంలో ఆమెకు సంబంధించిన ఏదో ఓ వార్త అయ్యేలా ఘనత దక్కించుకుంది. అయితే ఈ ఒక్క యానిమల్ సినిమాతో సాధించిన పేరుతో ఆఫర్లు త్రిప్తి డిమ్రి ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే తెలుగులో రెండు చిత్రాలకు సైన్ చేసినట్లు తెలుస్తోండగా నమరో నాలుగు బాలీవుడ్ చిగ్రాలను లైన్లో పెట్టినట్టు సమాచారం. అయితే ఈ ముద్దుగమ్మ త్వరలోనే పెళ్లి చేసుకోబోతుందనే వార్త నెట్టింట బాగా హల్చల్ చేస్తోంది. దే విషయమై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో త్రిప్తి డిమ్రి మాట్లాడుతూ పెళ్లికి సంబంధించి తన మనసులోని మాటను బయట పెట్టింది. ఇప్పట్లో తనకు పెళ్లి చేసుకోవాలనే కోరిక లేదని, ప్రస్తుతానికి నా కేరీర్ పైనే దృష్టి పెట్టానని 2030 తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేసింది. అయితే నాకు కాబోయే భర్తకు చిల్లి గవ్వ ఉండకున్నా ఫర్వాలేదని మంచి మనసు ఉండి అవతలి వారిని అర్థం చేసుకునే గుణం ఉంటే చాలని తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వ్యాఖ్యలు సోషల్మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

## శర్వానంద్‌తో జతకట్టనున్న మాళవికా నాయర్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ 'మనమే'. వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తుండగా.. ఈ సినిమాను శమంతకమణి, దేవదాస్ చిత్రాల ఫేమ్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా పూర్తి అవ్వకముందే మరో సినిమా సైన్ చేశాడు శర్వానంద్. లూజర్ తో మంచి పేరు తెచ్చుకున్న అభిలాష్ రెడ్డితో తన తదుపరి వెంచర్‌లో శర్వానంద్ నటించనున్నారు.




అయితే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో హీరోయిన్‌గా టాలీవుడ్ నటి మహానటి ఫేమ్ మాళవిక నాయర్ ను తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మాళవిక నాయర్ ను మేకర్స్ సంప్రదించగా.. మాళవిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. యువి క్రియేషన్స్ ఈ ప్రాజెక్ట్ ను నిర్మించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు

**నటి రష్మిక మందన్న అంతరంగం**

రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది.తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో అతని సలహా తీసుకుంటాను, అతని అభిప్రాయం తనకు ఎంతో అవసరమని' రష్మిక ఈ ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మిక ప్రస్తావించింది. ఇప్పుడు చెప్పిన ఈ విషయాలను బట్టి, రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య వున్న బంధం ఎటువంటిదో అందరికీ అర్థం అయిపోయి ఉంటుంది. ఈమధ్యనే రష్మిక నటించిన హిందీ సినిమా 'యానిమల్' చాలా పెద్ద విజయం సాధించి రష్మిక కి మంచి పేరు తీసుకు వచ్చింది. రణబీర్ కపూర్ ఇందులో కథానాయకుడు, సందీప్ వంగ దర్శకుడు. తెలుగులో కూడా కొన్ని పెద్ద ప్రాజెక్టులు రష్మిక చేతిలో వున్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**